RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 287 పేజీలు - 09 మంగళవారం 09 సెప్టెంబర్ 2025

## సిఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు

### బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం కోర్టు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 08:** సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

## గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

- ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం
- ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు
- మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం
- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం
- గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 08 :** హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు- సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, మిగతా2లో...

## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక



- ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..
- ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 08 :** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. మిగతా2లో...

## పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్

అందరితో చర్చించిన తరవాతే కెసిఆర్ నిర్ణయం

కాళేవ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా

మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 08 :** మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితీఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ మిగతా2లో...



## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

- వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 08 :** తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. మిగతా2లో...

## ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు హైకోర్టులో బిగ్ షాక్



**తొలి అక్షరం/అమరావతి, సెప్టెంబర్ 08 :** ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు హైకోర్టులో బిగ్ షాక్ తగిలింది. సినిమా ప్రమోషన్‌లో ప్రభుత్వ నిధులు, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని, మంత్రిగా ఉంటూ సినిమాల్లో నటిస్తున్నారని ఆరోపిస్తూ మాజీ ఐఎఎస్ అధికారి విజయ్ కుమార్ గత నెల19వ తేదీన పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ వాహనాలు, భద్రతా సిబ్బందిని మిగతా2లో...

## బీహార్‌లో సర్ పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు

## కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 08 :** బీహార్‌లో ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు- అయ్యే గుర్తింపు పత్రంగా పరిగణించాల్సిందేనని సుప్రీంకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. సర్ డ్రైవ్‌లో ఓటర్ గుర్తింపు కోసం ఆధార్‌ను మిగతా2లో...



2లో

## 21 నుంచి దసరా సెలవులు

## కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

- బిజెపితో బిఆర్ఎస్ లోపాయకారి మద్దతు
- రైతులు ఆందోళన చెందుతున్నా కేంద్రం రాజకీయం
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎటువైపో చెప్పాలని డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 08 :** కేందప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత మిగతా2లో...

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేయనున్న మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 08 :** ప్రతిష్ఠాత్మకంగా భావిస్తు న్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన మిగతా2లో...



## బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

### - బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 08 :** బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి మిగతా2లో...

## వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

- బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 08 :** మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి మిగతా2లో...

## ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు హైకోర్టులో బిగ్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

సినిమా కార్యక్రమాలకు ఉపయోగించారని పిటిషన్‌లో వెల్లడించారు. దీనిపై హైకోర్టు సోమవారం విచారణ జరపనుంది. ఇదిలా ఉండగా ఈ విషయంపై గత నెలలో హైకోర్టు ముందుకు వచ్చిన విచారణలో రాష్ట్ర హెూంశాఖ తరపు ప్రభుత్వ న్యాయవాది జయంతి స్పందించారు. ఉప ముఖ్యమంత్రి వ్యక్తిగత హెూదాలో ప్రతివాదిగా చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యాజ్యం పరిశీలించిన న్యాయమూర్తి జస్టిస్ జోతిర్మయి ప్రతాప సిబిఐ, ఎసిబి తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పేర్లను కేసుల విచారణ జాబితాలో పేర్కొనకపోవడాన్ని తప్పుపట్టారు. వారి పేర్లను చేర్చాలని రిజిస్ట్రీని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసిన సంగతి విదితమే.

## బీహార్‌లో సర్ పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు

(మొదటి పేజీ తరువాయి)

12వ గుర్తింపు పత్రంగా స్వీకరించాలని ఈసీకి సూచించింది. అయితే, ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా మాత్రం పనిచేయదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్ పక్రియలో ఆధార్ కేవలం ఓటర్ గుర్తింపు పత్రంగా మాత్రమే పని చేస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రంలో ఎన్నికల సంఘం స్పెషల్ సర్ డ్రైవ్ చేపట్టింది. ఓటరు జాబితాలను సమగ్రంగా సవరించడానికి, నవీకరించడానికి ఎన్నికల సంఘం నిర్వహించే ఒక పక్రియ. సర్ ముఖ్య ఉద్దేశ్యం ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన లేదా నియోజకవర్గం మారిన ఓటర్ల పేర్లను తొలగించడం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో ఓటర్లు తమ గుర్తింపు కోసం సర్ ఫారమ్‌తో పాటు– 11 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి అధికారులకు సమర్పించాలి. ఈ 11 గుర్తింపు పత్రాల్లో డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్ వంటి పత్రాలు ఉండగా.. ఇందులో ఆధార్ కార్డును చేర్చలేదు ఎన్నికల సంఘం. గుర్తింపు పత్రాల్లో ఈసీ ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సోమవారం న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. సర్ పక్రియలో ఆధార్ కార్డును 12వ గుర్తింపు పత్రంగా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని ఆదేశించింది. అయితే.. ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా పనిచేయదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఓటర్లు సమర్పించిన ఆధార్ కార్డులు నకిలీవి కాదని నిర్ధారించుకోవడానికి వాటి వాస్తవికతను ఈపీ పరిశీలించవచ్చని పేర్కొంది. అక్రమ వలసదారులను ఓటర్ల జాబితాలో చేర్చాలని ఎవరూ పోల్స్ సంస్థను కోరుకోవడం లేదని కూడా స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు సర్ డ్రైవ్‌లో ఓటర్ల నుంచి ఆధార్ కార్డులను స్వీకరించనందుకు అధికారులకు జారీ చేసిన షో–కాజ్ నోటీ–సులపై సుప్రీంకోర్టు ఈసీఐ నుంచి వివరణ కోరింది. ఈసీఐ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది మాట్లాడుతూ.. ఆధార్ సమర్పించకుండాఈసీని ఎవరినీ నిరోధించలేదని తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగిందో తెలుసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఈ పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు– ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేయనున్న మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఓటు– హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు. మంగళవారం ఉదయం ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు.

## కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరుబాట పడుతామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు– ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు. ఎరువుల వైఫల్యం బాధ్యత బిజెపి తీసుకోవాల్సిందేనని రాజకీయ కక్ష ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై తీర్చుకోవాలని సూచించారు. రైతుల సహకారంతో బిజెపికి వ్యతిరేకంగా ఒత్తిడిని తెస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు– ఎటువైపో చెప్పాలని పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్‌కుప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంపై బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

(మొదటి పేజీ తరువాయి)

వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు–, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు– రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు– భవనంలోని వసుధలో ఎఫ్–101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు– లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ– చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు. తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు. ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు– మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు– రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు– వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు– సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు– వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు– వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు– సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు– సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు– పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు– చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు– వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుం టున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియ మించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

## గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు– లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకు న్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.


## పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు– ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ– ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ– చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నా యని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

## 21 నుంచి దసరా సెలవులు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 08 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.




## బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేకుండా తమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు– ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

# నేటి సామాజిక పరిస్థితులకు అద్దం శ్రీ కావ్యం:మువ్వా శ్రీనివాస రావు



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 08:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల యందు సోమవారం రోజు శ్రీ కావ్యం శతక పుస్తక ఆవిష్కరణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన,ప్రముఖ కవి రచయిత విశ్లేషకులు మువ్వా శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా కుమారి జంపాల కావ్య చే రచించబడిన శ్రీ కావ్యం శతకం ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మువ్వా వారు మాట్లాడుతూ కథలు,కవితలు రాయడం వేరు చందస్సు తో కూడిన ఆటవెలది చందస్సులో రాయడం చాలా గొప్ప విషయం తన పుస్తకంలో నేటి సామజిక పరిస్థితులు కంటికి కనిపించే విధంగా రాయడం జరిగిందని,చిన్న వయస్సులో చాలా ధైర్యం చేసిందని,తర్ఫిదు చేయడంలో కొమ్మవరపు కృష్ణయ్య కృషి అమోఘమని వివరించారు. అనంతరం పుస్తక రచయిత్రిని, విచ్చేసిన ప్రముఖ కవులను, గ్రామపెద్దలను, ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పుస్తక ప్రచురణ దాత సయ్యద్ జహంగీర్, ప్రముఖ కవి, వాగ్గ్యేకారులు కన్నెగంటి వెంకటయ్య, ప్రముఖ కవి విశ్లేషకులు ఐనాల సైదులు,బాలసాహిత్య వేదిక కన్వీనర్ కోంద్రు బ్రహ్మం, కవి గుర్రపు సత్యనారాయణ, దంతాలపల్లి ఎం ఈ ఓ శ్రేదేవి, నర్సింహులపేట ఎం ఈ ఓ రామ్మోహన్,వీరారం హెచ్ ఎం లక్ష్మి నిర్మల, మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్, పి ఏ సి ఎస్ చైర్మన్ సంపేట రాము, మాజీ ఎం పి టి సి కొమ్మునేని సతీష్,దంతాలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు నాయక్,ఏ ఏ పి సి చైర్మన్ కొత్త ఎల్లమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్,స్వప్న,రమేష్, సునీత,ప్రేమ్ కుమార్, రామయ్య,సాయి కుమార్, రోషిణి,యాకస్వామి, మాధవి, గ్రామ పెద్దలు,సాహితీ వేత్తలులు,సాహితీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నాగేశ్వరరావుని కలిసిన అక్షరం రిపోర్టర్ దంపతులు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 7:**డాక్టర్ నాగేశ్వరరావు సివిల్ సర్జన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నీ రామన్నపేట తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు నేటి రోజుల్లో నిజాయితీగా పని చేస్తున్న డాక్టర్లలో ఒక మంచి డాక్టర్ నాగేశ్వరరావు అని ప్రజలకు ఎలాంటి సర్జరీ సమస్యలు ఉన్న ఒక సివిల్ సర్జన్ గా రామన్నపేట ప్రాంతానికి ఆలేరు ప్రాంతానికి నిజాయితీగా సేవలందించడం చాలా గొప్ప విషయమని గతంలో ఈ ప్రాంతానికి డాక్టర్ సుధాకర్ రెడ్డిడాక్టర్ వాసుదేవరావు డాక్టర్ నర్సింగ్ రావు చేసిన సేవలుఈ ప్రాంత ప్రజల మనసుల్లో వారు నిలిచిపోయారనిఅలాంటి గొప్ప వారి తరహాలో నిజాయితీగా ఈ ప్రాంతాలకు సేవ చేయడం చాలా గొప్ప విషయమని తెలిపినారు నేటి సమాజంలో ఇలాంటి నిజాయితీపరులైన డాక్టర్లు ఉండడం చాలా గొప్ప విషయమని తెలిపినారు

## గణపతి లడ్డు గెలుచుకున్న మన జర్నలిస్ట్ సరాపురమేష్..

- వినాయక గంజిలో వేలంపాటలో పాల్గొన్న రమేష్..
- రూ.2.06 లక్షలకు లడ్డు కైవసం...



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 08:** మన జర్నలిస్టు మిత్రులకు లడ్డు వేలం పాటల గురించి వార్తలు రాయడమే తప్ప వేలంపాటలో లడ్డూలను కైవసం చేసుకునే ఆర్థిక పరిస్థితి ఉండదు. కానీ మొదటిసారి మన జర్నలిస్టు మిత్రుడు వినాయకుడి వేలంపాటలో లడ్డూని కైవసం చేసుకొని పాత సంప్రదాయానికి ముగింపు పలికాడు. లడ్డు వేలం పాటలో పాల్గొని కైవసం చేసుకున్న వ్యక్తులలో జర్నలిస్టులు కూడా ఉంటారని నిరూపించాడు. అతని ఎవరో కాదు జర్నలిస్టుగానే కాకుండా, వ్యాపారిగా కూడా పేరు మోసిన ఆంధ్రప్రభ నియోజకవర్గ ఇన్చార్జి సరాపు రమేష్. షాద్ నగర్ పట్టణంలో భారీగా ఏర్పాటు చేసి వినాయకులలో స్థానిక వినాయక గంజ్ వినాయకుడికి ప్రత్యేక స్థానం. మార్వాడి మిత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ఈ వినాయకుని వద్ద శనివారం రాత్రి జరిగిన లడ్డు వేలంపాటలో రూ.2.06 లక్షలకు సరాపు రమేష్ లడ్డు కైవసం చేసుకున్నాడు. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఈ కార్యక్రమంలో మార్వాడి మిత్రులు ఆయనను ఘనంగా సత్కరించారు. గణపతి ప్రత్యేక పూజల అనంతరం భారీ ఊరేగింపు మధ్య వినాయక నిమర్జన మహోత్సవం జరిగింది.

# రైతులకు యూరియా కొరతను నివారించి సకాలంలో అందించాలి

- సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ .....



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 9:**సిపిఐ పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు యూరియా కొరతను నివారించాలని రామన్నపేట యం.ఆర్.వో ఆఫీసు ముందు నిరసన వ్యక్తం చేసి యం.ఆర్.వో కి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, రైతు సంఘం నాయకులు ఎర్ర బిక్షపతి లు మాట్లాడుతూ గత పదిహేను రోజులుగా వర్షాలు కురుస్తూ పంటకి పురుగులు పట్టాయని, వాటి నివారణకు యూరియాను తగిన సమయంలో సరఫరా చేయకపోవటం మూలంగా పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని, తద్వారా రైతుల పెట్టుబడి కూడా చేతికి రాక రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏవో కారణాలు చెప్తూ యూరియాను సకాలంలో చేయక రైతులను ఇబ్బందుల పాలు చేస్తోందని, రైతులకు బడ్జెట్ కేటాయించడం కాదని, వాటిని అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, వెంటనే రైతుల యూరియా సమస్యను నివారించి వారు నష్టపోకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు . వినతి పత్రం ఇచ్చినవారిలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, గంగాపురం వెంకటయ్య,వీరమల్ల వెంకటయ్య, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# భవిత,భవనమును,వికలాంగుల టాయిలెట్స్ పనులకు శంకుస్థాపన

- చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 08:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ఏడు లక్షల రూపాయల విలువగల భవిత భవనమును,ఒక లక్ష డెబ్బై వేల రూపాయల విలువగల వికలాంగుల టాయిలెట్స్ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, ఈ కార్యక్రమం అయన వెంట AMC వైస్ చైర్మన్ తొర్రూరు, దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ బట్టు నాయక్,తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి,ఎంపిడీఓ విజయ ఎంపీవో అప్సర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసిన రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 8:**ఎంపీటీసీ ఓటర్లు జాబితా, పోలింగ్. స్టేషన్ ల గురించి రామన్నపేట మండలం లో మండల స్థాయి రాజకీయ పార్టీ అధ్యక్షుల కార్యదర్శులతో సమావేశం రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మమ్మద్ జమీరుద్దీన్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోష బోయిన. మల్లేశం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి టిడిపి పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఫజల్ కార్యదర్శి పోష బోయిన మల్లేశం సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ ఎర్ర రమేష్ గౌడ్డీఎస్పీ పార్టీ నాయకులు నకిరేకంటి. నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# రికార్డు స్థాయిలో మోత్కూల గూడ గ్రామపంచాయతీ వినాయక లడ్డూ వేలం

**గ్రామంలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన మహోత్సవం**

**గ్రామం పంచాయితీ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జన మహొత్సవ కార్యక్రమం**

**మొదటి లడ్డూను 241000/- రూపాయలకు కైవసం చేసుకున్న జెట్ట శివ కుమార్ తండ్రి శ్రీశైలం**

**రెండవ లడ్డును 182,000,/- కైవసం చేసుకున్న జెట్ట రాజు తండ్రి శంకరయ్య**

**గణేశుని కరుంగళి మాల,కలశం 62000/- రూపాయలకు కైవసం చేసుకున్న జెట్ట మహేందర్ తండ్రి రామచంద్రయ్య**



**తొలి అక్షరం/నందిగామ, సెప్టెంబర్ 08:** షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వివిధ ప్రత్యేకమైన వినాయక మండపాలను ఏర్పాటు చేస్తూ, ప్రతి సంవత్సరం నూతన గణేష్ విగ్రహాలను ప్రతిష్టిస్తూ గణపతి ఉత్సవాలను నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ వినాయక కమిటీ సభ్యులు గణేష్ మండల్ వద్ద 11 రోజులు నిర్విరామంగా ప్రత్యేక పూజలు ఉదయం, సాయంత్రం గణనాథునికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. గణనాథునికి జై జై అంటూ...11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గంగమ్మ ఒడికి చేర్చడానికి గణనాథునికి బై బై చెప్పడంతో పాటు నిమజ్జన కార్యక్రమ వేడుకల్లో భాగంగా గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి, అలంకరించి, పూలమాలలు వేసి,గ్రామం రికార్డ్ స్థాయిలో లడ్డు వేలం పాటను నిర్వహించారు.లడ్డు వేలం ప్రక్రియలో మొదటి లడ్డును జెట్ట శివ కుమార్ తండ్రి శ్రీశైలం 241000?కు కైవసం చేసుకొని గ్రామ రికార్డు స్థాయిని సృష్టించింది,రెండవ లడ్డును 182000/-రూపాయలకు జెట్ట రాజు తండ్రి శంకరయ్య వారు కైవసం చేసుకోగా, గణనాథుని కరుంగళి మాల,కలశం 62000/- లకు జెట్ట మహేందర్ తండ్రి రామచంద్రయ్య కైవసం చేసుకున్నారు. లడ్డులను,కలశం గ్రామపంచాయతీ వినాయక కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. అనంతరం వినాయకుని నిమజ్జనం ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోత్కూల గూడ గ్రామపంచాయతీ వినాయక కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు వినాయకుని భక్తులు పెద్ద ఎత్తున గణనాథుని నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొందుర్గు న్యూ మాంక్స్ కుంగ్ పూ ఆధ్వర్యంలో స్పైరింగ్ క్యాంపు



**తొలి అక్షరం/కొందుర్గు,సెప్టెంబర్ 07:** షాద్ నగర్ నియోజకవర్గం లోని కొందుర్గు మండలంలోని జిమ్ పటేల్ గార్డెన్ లో న్యూ మాంక్స్ కుంగ్ పూ ఆధ్వర్యంలో స్పైరింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపుకు వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుండి 100 పైగా విద్యార్థులు విద్యార్థినులు పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు అందులో భాగంగా 20 మంది విద్యార్థులు గ్రీన్ బెల్ట్ మరియు 10 మంది విద్యార్థులు ఆరంజ్ బెల్ట్ 10 మంది విద్యార్థులు ఎల్లో బెల్ట్ గ్రేడ్లను సాధించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండర్ అండ్ టెక్ డైరెక్టర్(ఎం జె ఎస్ కే ఏ ఐ)ఖాజా పాష మాస్టర్ చేతుల మీదుగా బెల్టులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రామ్ మాస్టర్,జడ్చర్ల సత్యం మాస్టర్, హైదరాబాద్ యోగేష్ యాదవ్ మాస్టర్,షాద్ నగర్ మాస్టర్ బాలకృష్ణ స్థానిక మాస్టర్స్ బ్రూస్లి కుంఫు మాస్టర్ నందు, గిరి,నరేష్, రామకృష్ణ,రాజు, ప్రభు, అనిల్, గణేష్,నిర్మల్,గౌతమ్, ఎస్ గణేష్ పాల్గొన్నారని రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ జిల్లెల్ల రమేష్ మాస్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీకావ్య శతక పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 08:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన జంపాల కావ్య రచించిన శ్రీకావ్య శతక పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే ఇలాంటి కవితలను రచించడం చాలా అభినందనీయమని ఆమె సమయస్ఫూర్తి చాలా గొప్పదని కొనియాడారు.

## శ్రీలక్ష్మి ఇవి హబ్ బంపర్ లక్కీ డ్రా వెల్లడి

**50,000/- రూపాయల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని గెలుచుకున్న సామాజికవేత్త నీల రవీందర్**




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 07:** జడ్చర్ల వెళ్ళు రోడ్డులో ఎస్సార్ పెట్రోల్ పంప్ ఎదురుగా శ్రీ లక్ష్మీ ఇవి హబ్ షాద్నగర్ ప్రొప్రైటర్ యచ్చం రాఘవేందర్ వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ఎలక్ట్రిక్ వెహికల్ లక్కీ డ్రా లో షాద్ నగర్ కు చెందిన సామాజిక కార్యకర్త నీల రవీందర్ గారికి 50 వేల రూపాయల ఎలక్ట్రిక్ వాహనము గెలుచుకున్నారు. ఇట్టి వాహనము వారి కుమార్తె అయినా నీలా సిరివర్ష పేరుమీద టోకెన్ తీసుకోవడం జరిగిందని నీల రవీందర్ తెలిపారు.

## ప్రథమ చికిత్సలయాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ప్రథమ చికిత్సలయాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదినూరి సాయి కృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సముద్రాల కనకయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ఈడంపాక ప్రకాశం,ఈదునూరి దిలీప్,పోలిశెట్టి ప్రతాప్,ఎడ్ల కిష్టయ్య కొమ్ము దయాకర్, ఈడంపాక అన్వేష్ కొమ్ము కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మేళచెరువు తండాకు రోడ్డు మౌలిక సదుపాయాల సౌకర్యాలు కల్పించాలని సిపిఐ పాదయాత్ర

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మేళచెరువు తండాకు రోడ్డు,మౌలిక సదుపాయాల సౌకర్యం కల్పించాలని కోరుతూ సిపిఐ పార్టీ చేపట్టిన పాదయాత్ర. ఈ కార్యక్రమం అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు తండావాసులు.



## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ

**చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం అప్నా బజారు లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కానుక్కుర్తి భాగ్యమ్మ వైఫ్ ఆఫ్ రాజు, కి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వారికి భూమి పూజ చేసి ప్రొసీడింగ్ కాపీ అందచేసిన, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,పంచాయతీ కార్యదర్శి సదానందం, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు శిరీష -రాము, కదురు సాంబయ్య, కనుకుర్తి భాగ్యమ్మ- రాజు, లావణ్య లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆలేరు మేనేజర్‌కి ఘనంగా వీడ్కోలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ ఆలేరు శాఖ మేనేజర్ చెరుకూరి రామకృష్ణ బదిలీ కావడంతో వారికి మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి ఘనంగా సత్కరించి వీడ్కోలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనేజర్ రామకృష్ణ ఖాతాదారులకు,పాల సంఘాల చైర్మన్లకు బ్యాంకు సేవల విషయంలో పూర్తిగా సహకరించారని, ఖాతాదారుల మన్ననలను పొందారని తెలిపారు.ఈ సందర్భంగా ఆలేరు తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ నూతన మేనేజర్ గా విచ్చేసిన నితీష్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంతపురి పాల సంఘం చైర్మన్ పసుల సతీష్ రెడ్డి,బాహుపేట కాలనీ చైర్మన్ పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆగిన జూలురు-రుద్రవెల్లి హైలెవల్ బ్రిడ్జికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆర్%డ%బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి జూలూరు - రుద్రవెల్లి హైలెవల్ బ్రిడ్జి గత 12ఏళ్లుగా పెండింగ్లో ఉందని పాత కాంట్రాక్టర్కు టెండర్ రద్దు చేసి కొత్త ఏజెన్సీ ద్వారా నిధులు కేటాయించి పనులు ప్రారంబించాలని కోరారు. భువనగిరి - చిట్యాల రోడ్డు ప్రస్తుతం నేషనల్ హైవేలో ఉన్నది. కావున ఈ రోడ్డును ఆర్%డ%బీ రోడ్డుకు బదిలీ చేయాలని,హామ్(హెచ్ ఏ ఎం) పథకం కింద నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించి పనులను వేగవంతం చేయాలని మంత్రిని కోరారు.మూసీ నదిపై ఉన్న బోల్లెపల్లి- సంగెం బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ పిలిచి పనులు త్వరితగతిన ప్రారంబించాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ బేటీలో ఆర్%డ%బీ ఈఎన్సీ మోహన్ నాయక్ పాల్గోన్నారు.

## భువనగిరి పట్టణంలో జరిగిన మిలాద్-ఉన్-నబి వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ప్రవక్త హజరత్ మొహమ్మద్ ముస్తఫా సల్లేల్లాహు అలై హువ సల్లం మిలాద్ ఉన్ నబి జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి సన్మార్గంలో ప్రజలందరూ పయనించాలని కోరారు.



## ప్రపంచాన్ని సరైన కోణంలో చూపించే జ్ఞాన నేత్రమే అక్షరం...

**తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం..**





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 8:**రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం , అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవం కార్యక్రమం సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. మొదటగా భారతరత్న మాజి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం.. అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవం అక్షరం యొక్క విశిష్టతను గుర్తిస్తూ విద్యార్థులతో కలిసి ప్లే కార్డులు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ జీ పాల్గొని వారు మాట్లాడుతూ ఎంత మందికి దానం చేసిన తరగని నిధిలా వారితోనే ఉండేది విద్య మాత్రమే అని అక్షర జ్ఞానం అమ్మలాంటిది అని సమాజంలోని మానవ వికాసానికి , అసమానతులను తొలగించుటకు పలు హక్కులను కాపాడాలంటే విద్య ద్వారానే మార్పుకు సాధ్యమని , ప్రపంచాన్ని సరైన కోణంలో చూపించే జ్ఞాననేత్రమే అక్షరమని వారు తెలిపారు ..అలాగే తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులు , గ్రామ పెద్దలతో కలిసి గురువులను సత్కరించడం జరిగిందిఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని మాట్లాడుతూ భారతీయ సంస్కృతీలో గురువు అంటే వెలిగే దీపం లాంటివారని విద్యార్థులకు ఉపాధ్యాయులు వెన్నుముక లాంటి వారిని , తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానం ఎంతో విశిష్టమైన సమున్నతమైన గౌరవప్రదమైనది అని ఒక వ్యక్తి సమాజ పురోగతికి శ్రేయసుకు గురువు మార్గదర్శనం అని అలాంటి గురువులను గుర్తించడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్ల ప్రేమలత మురళీకృష్ణ , గ్రామ పెద్దలు పిట్ట రామ్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు జి. గణేష్ , పి.గోపాల్ రెడ్డి , కే. కృష్ణయ్య ,స్వర్ణలత , తనుశ్రీ తల్లిదండ్రులు గుండాల మల్లేష్ , వేముల వెంకన్న , కమలాకర్ , మల్లేష్ , ధనలక్ష్మి , సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ స్థాయిలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం

**-రూ.37,000కు లడ్డును దక్కించుకున్న గై, మనోజ్ దంపతులు.**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ లో లడ్డూ వేలంలో సరికొత్త రికార్డు నమోదైంది. రూ. 37,000కు వేలం పాటలో గై.మనోజ్, స్వర్ణలత దంపతులు సొంతం చేసుకున్నారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో ఇప్పటి వరకు ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో లడ్డూ వేలం వేయడం ఇదే తొలిసారి. మండలంలోని పెద్దకొర్పోలు గ్రామంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు రాత్రి ముగిశాయి. అయితే స్థానిక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి చేతిలో అడ్డూ వేలం పాటలో ఏకంగా రూ.37,000లకు పెద్దకొర్పోలు గ్రామానికి చెందిన గై. మనోజ్,స్వర్ణలత దంపతులు కైవసం చేసుకున్నారు. స్థానిక గ్రామంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో లడ్డూ వేలంపాట పాడటం సర్వత్రా చర్చనీయాంశమైంది. గతంలో కేవలం రూ.18 వేలు..20వేల వరకు వేలం పాట జరిగేది. కాని ఈసారి పాత రికార్డులను బ్రేక్ చేసి సరికొత్త రికార్డును సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గై.మనోజ్, ఎండి అన్వర్, రాజులపాటి మురళి, గంట రమేష్, గరిగే రాజు, పడాల రాజు, ఎండి మైనుద్దీన్, షరీఫ్, రాజులపాటి నవీన్, సంతోష్, నర్సింగోస్ కరుణాకర్, శ్రీకాంత్, రాజేష్, జమాండ్ల రాజు, మట్టె రాజు, భీష్మ, కృష్ణ,శివ, తదితరులు పాల్గొన్నారు.

## దవాఖానాలో....దురుసు ప్రవర్తన..!

- నేనే రాజు.. నేనే మంత్రి..
- నన్నెవరేం చేయలేరు...
- డ్రైవర్లు ..ఆసుపత్రి ఉద్యోగులా..?
- క్రింది స్థాయి సిబ్బందిని దూషిస్తున్న తీరు..
- దవాఖానకు అసలు సూపరిండెంట్.. ఎవరు!?






**తొలి అక్షరం/ములుగు , సెప్టెంబర్ 08:** ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో సిబ్బంది కొరతతో ఆసుపత్రికి వచ్చే రోగులు నానా రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ కాలేజీకి అనుబంధంగా పనిచేస్తుండగా... తెలంగాణ వైద్య విధాన పరిషత్ క్రింద వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి ఏటూరు నాగారం, వాజేడు,వెంకటాపురం సి హెచ్ సీ ఆసుపత్రులకు బదిలీ చేయగా...గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఉన్నతాధికారి క్రింది స్థాయి సిబ్బంది కొరత ఉండటంతో ఏటూరు నాగారం, వాజేడు మండలాలలోనీ సి హెచ్ సీ నుండి కొంతమంది సిబ్బందిని పై స్థాయి అధికారుల ఆదేశాలతో తిరిగి జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చినప్పటి నుండి సదరు ఉన్నతాధికారి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని యూనియన్ నాయకులు, క్రింది స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేసారు.

## మరిన్ని ప్రత్యేక వార్తలతో దుసుకెళ్లాలి.!

- జర్నలిస్ట్ మిత్రుల మధ్య దిర్శినం శంకర్ జన్మదిన వేడుకలు.!
- అభిమానించి సన్మానించిన సీనియర్ జర్నలిస్ట్ కేపీ.!





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 08:** యువ జర్నలిస్ట్,మిత్రుడు,శ్రేయోభిలాషి, ప్రజా సమస్యలే పోరాటంగా కృషి చేస్తూ ఎల్లవేళలా ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వార్తలు రాస్తూ,తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్న చట్టం పత్రిక దిర్శినం శంకర్ జన్మదిన వేడుకలు టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా సీనియర్ జర్నలిస్ట్,వార్త పత్రిక నియోజకవర్గం ఇంచార్జి కేపీ(ఖాజా పాషా)సమక్షంలో కేక్ కటింగ్ చేసి జరుపుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ,,,శంకర్ మరిన్ని ప్రత్యేక వార్తలతో దుసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ జన్మదిన వేడుకలలో టిడబ్ల్యూజేఎఫ్. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఎండి ఖాజాపాషా కెపి,తో పాటు జిల్లా కమిటీ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్,నరసింహారెడ్డి,అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్,నరేష్,స్థానిక జర్నలిస్టులు దారా యాదయ్య,కర్ణప్ప,బాలు,సంతోష్, చంద్రశేఖర్, వెంకట్,హరి,సురేష్,నరసింహ,రమేష్,కొత్తూరు జర్నలిస్టులు హరి జీవన్,నూర్,మధుసూదన్ గౌడ్,ఆంజనేయులు,అనిల్ కుమార్,అర్జున్ను,ఫెడరేషన్ నాయకులు కె. వెంకన్న బాబు,బైరమోని మహేష్,జగన్,బాలు(ఎస్బి)నందిగామ, కొత్తూరు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన నెక్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం అజ్మీరా మంగ్య తండా గ్రామంలో కోస మంచా తండా లో గుగులోత్ నీలా మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ సహాయంగా 50 కెజి ల బియ్యం ను ఆర్థికంగా 2000రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలోఅజ్మీరా మంగ్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోతు శివలాల్, బానోత్ హుసేన్,బానోత్ బొంద్యాలు, ధరవత్ సోములు, బానోత్ వినోద్,భూక్యా మోహన్, గుగులోత్ రవి. గుగులోత్ గణేష్,గుగులోత్ కిమ్యా,గుగులోత్ చక్రు,గుగులోత్ మధు, గుగులోత్ రాములు. గుగులోత్ రమేష్ గుగులోత్ దేవేందర్, గుగులోత్ ప్రవీణ్ గుగులోత్ విజయ్, గుగులోత్ హుసేన్,గుగులోత్ బాలుగుగులోత్ దేవేందర్ కప్పల నరేష్ సీనియర్ నాయకులు యువకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాకి సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో మండలాలలో రైతులందరికీ యూరియా సరాపరాను అందియాలని మండలాలలో వ్యవసాయ రైతులకు యూరియా అందకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారు. సొసైటీ వద్ద క్యూ కట్టినప్పటికీ యూరియా లభ్యం కావడం లేదు.వ్యవసాయం సీజన్లో దృష్టిలో పెట్టుకొని తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియాసరఫరా చేయాలని అదేవిధంగా ఈ మధ్యకాలంలో అకాల వర్షాలతో పత్తి వరి పంటలకు సంబంధించిన రైతులకు తీవ్ర నష్టం జరిగింది. నష్టపోయిన రైతులకు ఎకరానికి పత్తి రైతుకు 50వేల రూపాయలు వరి నష్టపోయిన రైతుకు ఎకరానికి 25000 ఇవ్వాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇంట్లో నిరుపేదలకు మంజూరైన ఇల్లు కట్టుకొని పరిస్థితుల్లో ఉన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో ఏ మాదిరిగా కట్టిందో ఈ ఐదు లక్షల లోపు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వమే నేరుగా కట్టియాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు ముసుగు పెంటారెడ్డి, బోల శీను, పల్లె వెంకన్న, ఎండి శంషుద్దీన్, మంచాల రాధమ్మ, పశువుల నరసింహ, గ్రామ శాఖ కార్యదర్శి జీవికలపల్లి పాండు, బొంగు భిక్షం, శనివారం భాగ్యమ్మ, సూదగాని వెంకన్న ,పల్లె శీను, రాపాక ఉమా, దొంతి వెంకటమ్మ, పైళ్ల రాంరెడ్డి, ఈశ్వరయ్య, నల్లయుద్ధానికి మారవైన దేవరాజు, యాదయ్య, గొట్టిపాముల సునీల్ కుమార్, చిన్నం శ్రీశైలం, రేగు పాండు, బీరకాయల పోచయ్య, నరసింహ, దుశెట్టి అండాలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందినటువంటి మక్తాల ఐలమ్మ కుటుంబాన్ని మాజీ సర్పంచ్ నాగుల యయాతి రాజు యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల యాదగిరి యాదవ్ మరియు పాల సంగం చైర్మన్ కడకంచి బీరయ్య,గౌడ సంఘం అధ్యక్షులు మక్తాల నరసయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు ఇంద్రాల సాయికుమార్,ఎర్ర సంపత్ రెడ్డి,ఎల్లబోయిన గోపాల్ కోల గణేష్,కోల రమేష్,జక్కు సంపత్ రెడ్డి,ఏనొత్తుల ఆనందు, ఎల్లబోయిన హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రోడ్లు నిర్మించాలి

**ములుగు కలెక్టర్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ధర్నా**

**సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్**






తొలి అక్షరం/ములుగు సెప్టెంబర్ 08:ములుగు. ములుగు ములుగు జిల్లాలోని ములుగు మండలం లోని. నూతన రోడ్లు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ ములుగు మండల సమితి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ములుగు మండలంలోని జగ్గన్నగూడెం గ్రామం నుండి కొత్తగూడెం మండలం ఊటాయి రాంపూర్ వరకు. సుమారు 15 కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మించాలని. మరియు ములుగు మండలం కొత్తూరు యాపల గడ్డ నుండి పొట్లపూర్ సుమారు నాలుగు కిలోమీటర్లు. పంచోత్కలపల్లి. నుండి కన్నయగూడెం వరకు నాలుగు కిలోమీటర్లు. కన్నయ్య గూడెం గ్రామం నుండి లక్నవరం సరస్ కట్ట పైకి సుమారు 5 కిలోమీటర్లు. నూతన రోడ్లు నిర్మించాలని. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేసినారు. ఈ నూతన రోడ్ల వల్ల ములుగు మండలం నుండి కొత్తగూడెం మండలానికి నల్లవెల్లి మండలానికి గోవిందరావుపేట మండలానికి ప్రజా సంబంధాలు గిరిజన ఆదివాసి సంబంధాలు మెరుగైతే అన్నారు. ప్రజల రవాణా కొరకు. ములుగు మండలం అభివృద్ధి కొరకు రోడ్లు తప్పనిసరి అన్నారు. గిరిజన సంబంధాలు మానవ సంబంధాలు ఈ నూతన రోడ్లతోని భవిష్యత్తులో బలపడతాయన్నారు. ఈ నూతన రోడ్లు లేక ప్రజలు అనేకమైన రవాణాచార్యులు భరించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. సుమారు రోడ్డు లేక 50 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రావణా సౌకర్యాల కోసం నూతన రోడ్లను మంజూరు చేయాలని లేనిచో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ ధర్నా సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ధర్నా అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా ఆందోళన పోరాటాల కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు. మండల కార్యదర్శి ముత్యాల రాజు. సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య. కవిటి నారాయణ. మంకిడి కృష్ణయ్య. కల్తీ తిరుపతి. ఈసం మహేందర్. బానోతు నారాయణ సింగ్. భూక్యాపురం సింగ్. నరసయ్య. సాంబయ్య. సంపత్. సుమారు 100 మంది పాల్గొన్నారు.

# నిరంతర శ్రామికుడు,విద్యా కుసుమం ప్రభాకర్ రెడ్డి దంపతులకు ఘనంగా సన్మానం

**సన్మానించిన జనని స్వచ్ఛంద సేవా సంస్థ(ఝేఎస్ఎస్)సభ్యులు**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:జనని స్వచ్ఛంద సేవా సంస్థ–ఆలేరు ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కేంద్రంగా గత 28 సంవత్సరాలుగా నిర్విరామ కృషి తో నిక్కచ్చిత పట్టుదలతో విద్యార్థుల భవిష్యత్తుకు పూలబాట వేస్తూ, అలిసిపోని నడుకతో ప్రగతి విద్యామందిర్ స్కూల్ ను ముందుకు నడిపిన స్కూల్ ప్రిన్సిపాల్ కరెస్పాండెంట్ కాయితీ ప్రభాకర్ రెడ్డి దంపతులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు చిరు జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మైదం భాస్కర్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బంగారుబాట వేసిన విద్యా కోవిధుడు ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పేరపు ఆనంద్, కన్వీనర్ కమలాకర్,కార్యదర్శి మద్దూరి శ్రీకాంత్ మరియు సంస్థ సభ్యులు జూకంటి సంపత్, జూకంటి క్రిష్ణ, జూకంటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 8 :రామన్నపేటలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి కోశాధికారి తునికి దశరథ ,జిల్లా ప్రచార కార్యదర్శి భాష మల్ల సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు మేడపైన ఉపేందర్ ప్రధాన కార్యదర్శి నామని అశోక్ బాబు మండల గౌరవ అధ్యక్షులు రుద్ర గణేష్ గౌరవ సలహాదారులు నాగటి యాదయ్య గోపగోని వెంకటరమణ చింతల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ యూనియన్ కోసం సమిష్టి కృషి చేయాలని అదేవిధంగా ఎక్స్పోకు వచ్చి వృత్తిలో అధునాతన నైపుణ్యత పొందాలని ఇట్టి అవకాశాలు అందరూ ఉపయోగించుకోవాలని అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది..

# చౌటుప్పల ఎంపిడిఓకు వినతి పత్రం అందజేత



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండలంలోని వృద్ధులు వితంతువులు వికలాంగులకు ప్రభుత్వం ఆసరగా అందజేస్తున్న పింఛన్లు (ఐరిస్) కంటి గుర్తింపు సరిగా రావడం లేదని కారణం చూపుతూ రెండు మూడు నెలలకు ఒకసారి ఇవ్వడం లేదు. తద్వారా వృద్ధులు పెన్షన్ దారులు అందరూ ఆర్థికంగా చాలా అవస్థలు పడుతున్నారు. అందువలన ఎంపిడిఓ చొరవ తీసుకొని పెన్షన్ దారుల కుటుంబ సభ్యులవారి సంతకం తీసుకొని వారికి పెన్షన్ అందజేసి వారికి న్యాయం చేయవలసిందిగా కోరుతు చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని అఖిలపక్ష రాజకీయ నాయకులు బిజెపి అధ్యక్షులు కైరం కొండ అశోక్,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, బిఎస్పి అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్, నాయకులు ఢిల్లీ మాధవ రెడ్డి, చిన్నం బాలరాజు, కత్తుల పరమేష్, జింకల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు వర్టూరు గ్రామంలో పల్లెనిద్రలో పాల్గొననున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం వర్టూరు గ్రామంలో 9వ తేదీ మంగళవారం రోజు సాయంత్రం 7:00 గంటలకు పల్లెనిద్ర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొననున్నారు. ఈ పల్లెనిద్రలో భాగంగా గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నారు. గ్రామ దళితవాడలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేసి వారితో పాటు సహపంక్తి భోజనం చేసి, అక్కడే బస చేయనున్నారు. రాత్రి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన వారి యొక్క ఇళ్లకు 10వ తేది బుధవారం రోజు ఉదయం వర్టూరు గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల యొక్క ఇళ్లకు స్వయంగా ముగ్గు పోసి భూమి పూజ చేయనున్నారు. ఇది ఇలా ఉండగా ఇదే గ్రామంలో కేసీఆర్ పల్లెనిద్ర చేసి డబుల్ బెడ్రూం ఇస్తానని మాట చెప్పి మాట మరచిపోతే ,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇప్పుడు అదే గ్రామంలో పల్లె నిద్ర చేసి నీరు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే బీర్ల ఐలయ్య పేరు నీళ్ల అయిలయ్యగా మారి ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గం ఇందిరమ్మ ఇళ్ల అంశంలో మొదటి స్థానంలో ఉండగా ఇండ్ల అయిలయ్యగా పేరు ప్రజలలో మారిపోయింది. ఈ మేరకు అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా బీర్ల ఐలయ్య ముందుకు వెళ్తున్నారు.

# మండలంలోని పలు సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా:సిపిఐ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండలంలో ఉన్న పలు సమస్యలపైన మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు సరిపడా యూరియా ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో వర్షాల కారణంగా రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న బిక్కేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించాలని డిమాండ్ చేశారు. బునాదిగాని కాలువకు సంబంధించి ఆత్మకూరు(ఎం)మండలంలో ప్రారంభించినప్పటికీ మిగతా మండలాల్లో భూసేకరణ చేసి త్వరగతిన కాల్వ పనులు పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన హామీలన్నీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులకు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసానికి నిధులు విడుదల చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సుమారు పది గ్రామాలకు కూడలిగా ఉన్న రహీంఖాన్ పేట స్టేజ్ వద్ద బస్సులు ఆపాలని, ప్రత్యేక స్టాప్ గా గుర్తించి ఎస్ఆర్ఓలో నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య,మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, మండల సహాయ కార్యదర్శి మహమ్మద్ నయీమ్,మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి,జక్క దయాకర్ రెడ్డి, జెల్ది రాములు,సోలిపురం లింగారెడ్డి,గుర్రం రాజమణి, కసరబోయిన సత్తయ్య,బొబ్బల లాల్ రెడ్డి,మారుపాక అంజయ్య, కల్వల నరసయ్య,ఆత్మకూరు పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య,మండల కౌన్సిల్ సభ్యులు సోమనబోయిన నరసింహ,దుర్గపతి నరసయ్య, మారుపాక యాదయ్య,తాళ్లపల్లి నర్సయ్య,కొమ్ము కిష్టయ్య, భూతరాజు యాదగిరి,యువజన సంఘం మండల అధ్యక్షులు అలంశెట్టి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 21 నుంచి అక్టోబరు 03 వరకు దసరా సెలవులు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:తెలంగాణ రాష్ట్రంలో దసరా సెలవులను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం. సెప్టెంబరు 21 నుంచి అక్టోబరు 03 వరకు పాఠశాలలకు సెలవులు ఇస్తున్నారు. సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 05 వరకు జూనియర్ కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

# గ్రామాల పేరు చూపే బోర్డును ఏర్పాటు చేసిన వడ్డేబోయిన శ్రీనివాస్, వెంకటేశంలు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో తుక్కాపురం వచ్చే చౌరస్తాలో తుక్కాపురం గ్రామానికి వచ్చే రోడ్డుకు వడ్డే బోయిన లచ్చమ్మ– యాదగిరిల జ్ఞాపకార్థం గ్రామాల పేరు చూపే బోర్డును చౌరస్తాలో పెట్టడం జరిగింది. దాతలు వడ్డెబోయిన శ్రీనివాస్, వెంకటేశంలు. ఈ కార్యక్రమంలో భువనగిరి కౌన్సిలర్ ఈ.నరసింహ,బింగి నరేష్,ఎలిమినేటి పాపిరెడ్డి, అంజిరెడ్డి,పన్నాల జంగారెడ్డి, బలవంత రెడ్డి, శ్రీరాములు, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అభినందన సన్మానోత్సవం

**- ప్రజాకవి,వాగ్గేయకరుడు. జయరాజు**



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8: జయరాజు మాట్లాడుతూ మహనీయులు సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ చూపించిన ఆశయ బాటలో ఈ ప్రాంతంలో పనిచేస్తూ నిరంతరంగా ప్రజల మేలు కొరకు పనిచేస్తున్న పార్నంది రామయ్య ను అభినందిస్తూ పదవీ విరమణ తర్వాత వారి యొక్క పూర్తికాలాన్ని సమాజ హితం కోసం పనిచేయాలని జయరాజు సందేశం అందించారు. ఆత్మీయ అభినందన సన్మానోత్సవములో ఇటీవల పదవీ విరమణ చెందిన పార్నంది రామయ్య ని సన్మానించడం జరిగింది. జలగం వీరస్వామి, తోట శ్రీనివాస్, కే వెంకన్న, బ్రాహ్మణపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రు, అక్షరం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా జనరల్ సెక్రటరీగా కొడిత్యాల పద్మ నియామకం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,సెప్టెంబరు 08: యాదాద్రి కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా జనరల్ సెక్రటరీగా కొడిత్యాల పద్మ నియామకం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వారికి నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొడిత్యాల పద్మ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, మహిళా కాంగ్రెస్ బలోపేతం,కోసం కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన వారికీ ధన్యవాదములు తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ ప్రతి గ్రామంలో బలంగా విస్తరించాల్సిన అవసరాన్ని, మహిళల హక్కులు, సమాజంలో వారి పాత్ర, మరియు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చేర్చడానికి అందరూ చురుకుగా కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

# యూరియా అమ్మకాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ




తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8: జిల్లాలో స్వయంగా యూరియా పంపిణీ (అమ్మకాలను) పరిశీలించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, సోమవారం జిల్లా కలెక్టర్ కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ, కురవిలో ఎస్పి, జిల్లాలోని (18) మంది ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు వారి వారి పరిధిలో ఉన్నటువంటి యూరియా కేంద్రాలలో స్వయంగా పరిస్థితిని పరిశీలిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.



# ముంబయి తెలంగాణ సంస్కృతి

**- బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం**





తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),సెప్టెంబర్8: వినాయక చవితి అనేది కేవలం ఒక పండుగ కాదు, అది ప్రజల మధ్య ఉన్న బంధాలను, సంస్కృతులను మరింత దగ్గర చేసే ఒక వేదిక. మహారాష్ట్ర రాజధాని ముంబయిలోనీ కల్యా తాలూకాలో బేడ(బుడగ)జంగం కులస్తులు తమ సంస్కృతిని,సంప్రదాయాలను సగర్వంగా నిలబెట్టుకోవడం చూస్తే, ఆ సంస్కృతుల గొప్పదనం ఎంతటిదో అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణానికి చెందిన బేడ (బుడగ) జంగాలు ముంబయి కల్యాలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు, వారి సంస్కృతికి అద్దం పడుతున్నాయి. వినాయక చవితిని పురస్కరించుకుని గణనాయక వినాయకుని ప్రతిష్ఠించి, నవరాత్రులు నిర్వహించడం వారి సంప్రదాయ గౌరవాన్ని, ఆధ్యాత్మికతను చాటి చెబుతుంది. **పండుగ ద్వారా సంస్కృతి పరిరక్షణ:** ముంబయిలో జరిగిన ఈ నిమజ్జన కార్యక్రమం కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదు. ఇది తమ సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను కాపాడుకోవాలనే వారి తపనకు నిదర్శనం. కొత్త ప్రదేశంలో, కొత్త వాతావరణంలో కూడా తమ ఆచార వ్యవహారాలను కొనసాగించడం ద్వారా, వారు తమ గుర్తింపును నిలబెట్టుకుంటున్నారు. ఈ నిమజ్జనం వేడుకలో పాల్గొన్న ఉపశాఖ ప్రముఖులు తుర్పాటి రమేష్, పి. ముత్తయ్య, కిషోర్, పి ముఖేష్, పి రామ్మూర్తి, ఎన్ రమణ,ఎన్ కార్తీక్,ఆర్ ఉప్పలయ్య, టి విజయ్, వంటి పెద్దలు తమ సమాజానికి దిక్సూచిగా నిలిచి, సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పవచ్చు. ముంబయి కల్యాలో జరిగిన ఈ గణపతి నిమజ్జనం, ఒక చిన్న వార్తగా కనిపించినా, దాని వెనుక ఒక సమాజం తమ అస్తిత్వాన్ని, సంప్రదాయాలను ఎలా బ్రతికించుకుంటున్నాయో వివరించే ఒక గొప్ప కథనం. వారి పండుగ స్ఫూర్తి, నిబద్ధత అందరికీ ఆదర్శనీయం.

# కాళోజీ నారాయణా..!!



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 8:** గన్నులు చేయలేని పనులు పెన్నులతో చేసి చూపినిప్పుల్లాంటి రచనలు సిరాచుక్కలతో రాసి మోడుబారిన లక్షల మెదళ్ళను కలాలతో కదిలించి ఆంధ్ర పాలకుల వివక్షను కవితలతో ఎత్తిపారేసి ఆగమవ్వకుండ తెలంగాణను ఉద్యమమురకలెత్తించి అందరి బాధను నెత్తినెత్తుకొని ఇదే నా గొడవంటూ సాగిపోవుటె బ్రతుకు ఆగిపోవుటె చావని ఆగిపోయిన ముందుకు సాగనేలేవెపుడనీ తోసుకొని పోవలయు తొలగి తోవెవడిచ్చుననిపడకు ఆరాటమూ బతుకు పోరాటమనికడవరకు సమర గీతిక సాగించి పుట్టుక నీది.. చావు నీది బతుకంతా దేశానిదంటూ ఎలుగెత్తి చాటిన ప్రజాకవీ.. 'నా' నుండి 'మా' వరకు పడుతలేదడుగనీ "మనం" అన్నప్పుడే పడుతది ముందడుగని తెలుగు బిడ్డవురోరి తెలుగు మాట్లాడుటకు సంకోచ పడియెదవు సంగతేమిటిరాయని పరభాషా సుడిలో పడనివ్వక తెలంగాణ యాసతో తెలుగొంపి తెలుగు తేటను కోట నిలిపిన విశ్వ మానవ విశాల హృదయా కాళోజీ నారాయణా.. మీకిదే.. మా హృదయ పారాయణం..!! తెలుగు భాషా దినోత్సవం (ప్రజా కవి కాళోజీ జయంతి ) సందర్భంగా... **పాల్వంచ హరికిషన్ 9502451780**

# గీత కార్మికుల ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలి

## కలెక్టర్ వినతి పత్రం అందజేసిన మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:** గీత కార్మికులకు సంబంధించిన హామీలను నెరవేర్చి, పెండింగ్లో ఉన్న గీత కార్మికుల ఎక్స్ గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హనుమంత రావుకు వినతిపత్రం అందజేసిన గౌడ జన పోరాట సమితి, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమం విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందని, రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు ప్రమాదాలకు గురై గాయపడిన, మరణించిన 66 మందికి ఎక్స్ గ్రేషియా మంజూరైన 2 కోట్ల 13 లక్షల రూపాయలను గత మూడు సంవత్సరం గడిచినా డబ్బులు అందించ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగులో ఉన్న ఎక్స్గ్రేషియా డబ్బులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాటమయ్య రక్షణ కవచాలు తక్షణమే పంపిణీ చేసి గౌడ గీత కార్మికుల మరణాలను అరికట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌడ జనా హక్కుల పోరాట సమితి, మోకుదెబ్బ యాదాద్రి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దూడల లక్ష్మణ్ గౌడ్, దూడల వీరస్వామి గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, మొరిగాడి ఉప్పలయ్య గౌడ్, బండి సత్యం, శ్రీను, మధు,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుడు గాజుల రవి మృతి

## మున్సిపల్ కమిషనర్. టి రాజేశ్వర్

## సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, కంపెల్లి శ్రీనివాస్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 9:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉదయం 7 గంటలకు గజర్ల రవి హరిజన వాడలో గల తన ఇంటి లో తుది శ్వాస విడిచినారు. వారి మరణ వార్త తెలుసుకొని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, సి ఐ టీ యు జిల్లా నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, కాంపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ కార్మికులు చేరుకొని వారి మృతి దేహానికి పూల మాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు.తదనంతరం వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఆ పనిని నమ్ముకుని పనిచేయడం జరుగుతుంది కాబట్టి అతనికి రావలసిన బెనిఫిట్స్ అన్ని చెల్లించాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.మట్టి ఖర్చుల కింద మున్సిపాలిటీ వారు 10 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరుణాకర్, రాజేష్,పుచ్చకాయల కృష్ణ, వార్నండ్ కృష్ణ, చిరంజీవి,చెడుపాక శ్రీను , మనోహర్, ఆవుల వీరన్న, పుష్ప రాజ్, విజయ్, సైదులు, అర్చన, ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రయివేట్ ఉపాధ్యాయులకు సన్మానం

## ప్రయివేట్ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహణ

## డిసిసి ప్రెసిడెంట్ భరత్ చందర్ రెడ్డి,ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం,గణపురపు అంజయ్య,విజయ కుమారి,శంతన్ రామరాజు





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8:** ఉపాధ్యాయ వృత్తి కరిగే క్రొవ్వత్తి లాంటిదని, క్రొవ్వత్తి కరుగుతూ వెలుగు నిచ్చుచూ తను కరిగి పోయినట్లు ఉపాధ్యాయ వృత్తి అదే కోవకు చెందిందని మహబూబాబాద్ జిల్లా ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండు మురళి అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని 400 మందికి శాలువా,మెమంటో, ప్రశంస పత్రంతో సన్మానించారు.ఈ సందర్భంగా గండు మురళి కార్యక్రమంకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డీసీసీ ప్రెసిడెంట్ జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య,మాట్లాడుతూ నమ్మిన వృత్తిలో కులం, మతం, లింగం, డబ్బు బేధం లేకుండా నిరంతరం విద్యా శ్రేయస్సు కోసం పాటుపడతారని ఉపాధ్యాయులని కొనియాడారు. ఉపాధ్యాయులకు 12 నెలలు జీతం ఇవ్వాలని ప్రయివేట్ యాజమాన్యాన్ని కోరారు.కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య,జిసిడిఓ విజయ కుమారి బిసి సాధన సమితి సెక్రటరీ శాంతన్ రామరాజు,రోటరీ క్లబ్ సత్యం, డా. వీరన్న,ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం ట్రస్మా ప్రధాన కార్యదర్శి చిర్ర యాకాంతం, ట్రస్మా మండల్ అధ్యక్షులు మల్లారెడ్డి,జాయింట్ సెక్రటరీ కృష్ణ మూర్తి,భూపాల్ రెడ్డి,సురేష్,మంజుల,జిల్లా అధ్యక్షులు గండు మురళి,ప్రధాన కార్యదర్శి చేపూరి రవి,గౌరవ అధ్యక్షులు కూటికంటి మధు,ఉపాధ్యక్షులు సుధాకర్,కోశాధికారి రాంబాబు,సోషల్ మీడియా కన్వీనర్ శరత్,సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, మధు సూదన్,డోలి సుధాకర్, గట్టు అశోక్,కుమార్,ఉపాధ్యాయులు సొల్లేటి వెంకన్న, ప్రవీణ్,ప్రభాకర్, యాకయ్య, మహిళా ఉపాధ్యాయినిలు శ్రీజ, హిమ బిందు, అరుణ,రజిత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన చేయూత పెన్షన్ దారులు





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముట్టడి విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో భారీగా జరిగింది.ఈ ముట్టడికి చేయూత పెన్షన్ దారులు భారీగా పాల్గొని కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు, అనంతరం విహెచ్పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గత ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఫెన్షన్ లు పెంచుతామని చెప్పి ఫెన్షన్ దారుల ఓట్లు వేసుకుని ఇప్పుడు ఫెన్షన్ పెంచకుండా మోసం చేశారు,ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఫెన్షన్ దారుల అందరు చిత్తు చిత్తుగా ఓటమి పాలు చేస్తామని హెచ్చరించారు, సీఎం కుర్చీలో కూర్చునే హక్కు రేవంత్ రెడ్డి కి లేదని మండిపడ్డారు, ఫెన్షన్ లు పెంచుకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ ఉద్యమం ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ, ఎమ్మెస్పి జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చలగోల వెంకన్న గౌడ్,పోలేపాక శంకర్, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి భూక్యా వెంకన్న, ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష్మణ్,కోశాధికారి కొండా వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు బైగళ్ళ సహదేవ్, బుడిగే శ్రీరాములు జిల్లా కార్యదర్శి,రుద్ర తిరుపతి,జెర్రిపోతుల నారాయణ ,మండల అధ్యక్షులు జల్లే ఉపేందర్,బండారి సొరంగం,ధర్మ,గుర్రం ప్రభాకర్, విహెచ్పిఎస్ మహిళా అధ్యక్షురాలు తంగళ్ళపల్లి మంజుల,జిల్లా ప్రధాన కార్యదర్శి కాలేరు జ్యోతి,ఉపాధ్యక్షురాలు ముసిపట్ల జ్యోతి పిడుగు హైమా,జిల్లా ప్రచార కార్యదర్శి మద్ది రాజు,జిల్లా నాయకురాలు అనసూయ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ,మంద యాకమళ్ళు,కందిపాటి బిక్షపతి మాదిగ , రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య,సురుగు ఐలయ్య, చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# కాలనీలలో వీధిలైట్లు,సైడ్ డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని ధర్నా





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8:** మహబూబాబాద్ పట్టణంలోని ప్రగతి నగర్ కాలనీలో వీధిలైట్లు, సైడ్ డ్రైనేజీ రోడ్డు సౌకర్యము కల్పించాలని మున్సిపల్ కార్యాలయం ముందు ప్రగతి నగర్ కాలనీవాసులు ధర్నా నిర్వహించడం జరిగింది, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం మున్సిపల్ మేనేజర్ కి సమర్పించడం జరిగింది. ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ మాట్లాడుతూ పట్టణంలోని కాలనీలలో వీధిలైట్లు లేక ప్రగతి నగర్ కాలనీలో గత 15 సంవత్సరాలుగా పేద ప్రజలు నివాసం ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. ఆ కాలనీలో వీధిలైట్లు లేక పాములు, తేళ్లు విషపురుగుల బారినపడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో సైడ్ డ్రైనేజీ రోడ్డు సౌకర్యం, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కరించని ఎడల ఆందోళన తీవ్రతరం చేస్తామని అధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు గుజ్జు కృష్ణవేణి, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్, పిఓడబ్ల్యు సామ రజిత, ఎండి కవిత, ముత్తయ్య, వెంకటమ్మ, సురేష్, లింగన్న, కళ్యాణ్, భావుసింగ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# వరస బైకు చోరీలతో హడలెత్తిస్తున్న దొంగలు

- వాహనదారుల దొంగలను పట్టుకున్న పోలీసులు..
- 2లక్షలు రూపాయల విలువ గల 4బైకులు స్వాధీనం.
- వివరాలను సీఐ విజయ్ కుమార్.!






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 08:** షాద్ నగర్ పట్టణంలో గత కొంత కాలంగా పార్కు చేసి ఉండే బైకులను చోరీ చేస్తున్న ఇద్దరు బైకు దొంగలను పట్టుకున్నారు.ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ విజయ్ కుమార్ వెల్లడించారు.ఇందిరానగర్ కాలనీ షాద్ నగర్ కు చెందిన వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు,, Ap 36,z 4694 గల గ్లామర్ బైక్ తన ఇంటి ముందు పార్కు చేసి,తిరిగి ఉదయం వచ్చి చూడగా బైక్ కనిపించకపోవడంతో 11/07/2025 న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఫిర్యాదుదారుడి మేరకు కేసు దర్యాప్తు చేయగా టెక్నికల్ ఆధారంగా మరియు బ్యాటరీ సుదర్శనలను 08/09/2025 నా అరెస్టు చేసి విచారించగా ఇండ్ల ముందు నిలిపి ఉన్న బైకులను హ్యాండిల్ విరగగొట్టి అక్కడినుంచి వాహనాలను తీసుకెళ్లి తీసుకెళ్లడం జరిగిందని నిందితులు ఒప్పుకున్నారు.నిందితుల వద్ద నుండి నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.శంషాబాద్ ఏసీపీ రాజేష్,అడిషనల్ డిసిపి పూర్ణచంద్రరావు,మరియు షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో టౌన్ సిఐ విజయ్ కుమార్,డిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేసు విచారణ చేయడం జరిగిందని అన్నారు.ఈ కేసులో ఛేదించేందుకు కృషి చేసిన వారిలో క్రైమ్ డిఎస్ఐ. జి శివారెడ్డి, క్రైమ్ టీం రవీందర్,సంతోష్, కర్ణాకర్,జాకీర్ మరియు రాజు లను అభినందించారు.

# ప్రాణాలైనా ఇస్తాం కానీ... మా పొలాలు మాత్రం ఇవ్వం.!

## రైతుల పొలాలను లాక్కుని రోడ్లు వేస్తారా?

## అభివృద్ధి పేరుతో పొలాలను లాక్కుంటారా?

## రీజనల్ రింగ్ రోడ్డు రూట్ మార్చాలంటూ రైతన్నల నిరసన,ధర్నాలు.

## తొమ్మిదిరేకుల గ్రామ రైతులు,ప్రజలు ఆగ్రహం.!




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 08:** అభివృద్ధి పేరుతో రైతుల పొలాలను లాక్కుని రోడ్లు వేస్తారా? అంటూ ప్రభుత్వం పై తీవ్ర ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు రైతన్నలు,ప్రజలు..రంగారెడ్డి జిల్లా కేషంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామము నుండి మార్కింగ్ ఇచ్చిన రీజనల్ రింగురోడ్డు నమూనాపై ఆ గ్రామ రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.ఈ సందర్భంగా మీడియా ద్వారా మాట్లాడుతూ,,,తరతరాల నుండి వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాము అలాంటి భూమి మాకు లేకపోతే మా కుటుంబాలు వీధి పాలవుతాయని ఆవేదన చెందారు.చిన్న సన్నకారు రైతుల జీవితాలు బుగ్గి పాలవుతాయని రోదిస్తున్నారు.300 కుటుంబాల జీవనాధారం వ్యవసాయమే అలాంటి భూములను వదులుకోవడానికి మేము సిద్ధంగా లేమంటూన్న రైతన్నల ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.మాకున్నది ఎకరా,రెండు ఎకరాల భూమి మాత్రమే,అదికూడా లేకపోతే మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నిస్తున్నారు.మాప్రాణాలైన వదులుకుంటాం కానీ మా భూములు వదులుకోమన్నారు.మీడియా ద్వారా ప్రభుత్వాన్ని మేము కోరుకునేది ఒక్కటే మా భూముల్లో నుండి కాకుండా బీడు భూముల నుండి వెళ్ళే మార్గం చూడండన్నారు.మా జీవితాలు రొడ్డుపాలు చేయకండి అంటూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు.ఈ నిరసన, ధర్నా కార్యక్రమంలో రెట్కతులు,గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాలుగా ఆవిష్కరణకు నోచుకోని మహనీయుల విగ్రహాలు

- వర్గపోరే దీనికి ప్రధాన కారణమా? ● ఆర్థిక వనరులా?





**తొలి అక్షరం/మిర్యాలగూడ,సెప్టెంబర్ 8:** వేములపల్లి మండలంలో మూడు దశాబ్దాలుగా బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలు ఆవిష్కరణకు నోచుకోకపోవడానికి వర్గ పోరే ప్రధాన కారణమా? అనిపిస్తుంది. మండల కేంద్రంలో మహనీయుల వారసులమని చెప్పుకొని తిరిగే కొంతమంది పెద్దమనుషులు మేము అంబేద్కర్ వారసులము బాబు జగ్జీవన్ రావు కార్యసాధకులము అని చెప్పుకుని తిరిగే నాయకులు మహనీయుల విగ్రహాలను ప్రతిష్టింప చేసిన తర్వాత వారిలో వారికి ఐక్యత కుదరక ఆవిష్కరణ కూడా చేయకుండా అర్ధాంతరంగా వదిలేయడం చాలామందికి అసంతృప్తిని కలిగిస్తుంది. విగ్రహాల నిర్మాణానికి పలువురు ప్రముఖుల దగ్గర చందాలు తీసుకొని అందులో కొంత మొత్తం విగ్రహాలకు ఖర్చు చేసి ఆవిష్కరణ చేయకపోవడానికి ఆర్థిక వనరే ప్రధాన కారణమా లేక వర్గ పోరా ? అని దళిత సామాజిక వర్గ ప్రజలే కాదు అగ్రవర్ణ నాయకులు కూడా ఎగతాళిగా మాట్లాడుతూ అవహేళన చేస్తున్న పరిస్థితి నెలకొన్నది,అయితే ఈ విగ్రహాలు అద్దంకి నార్కెట్పల్లి ప్రధాన రహదారి వెంట ఉండడం వల్ల ఆ రహదారి వెంట వెళ్లే అంబేద్కర్ ఆశయ సాధకులు దళిత సామాజిక వర్గాలకు చెందిన నేతలు ప్రముఖులు ఎందుకు ఇలా మానియుల విగ్రహాలను నడిరోడ్డుపై వదిలేశారనిఆగ్రహాన్ని వ్యక్తం చేయడం తప్ప చేసేదేమీ లేక నిట్టూర్చి వెళ్ళిపోతున్నారు. ఇప్పటికైనా దళిత సామాజిక వర్గాల వారు మేలుకొని మహనీయుల విగ్రహాల పట్ల కొంత సామాజిక బాధ్యతను ఏర్పరుచుకోవాలని మహనీయుల ఆశయ సాధకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మీడియాపై దాడులు, దౌర్జన్యాలు సహించం

- షాద్ నగర్ టిడబ్ల్యూజేఫ్ నాయకుల హెచ్చరిక నందిగామ ఆదాబ్ హైదరాబాద్ జర్నలిస్టు సందీప్ ఘటనపై స్పందన
- షాద్ నగర్, కొత్తూరు, నందిగామ జర్నలిస్టుల మద్దతు
- నందిగామ సిఐ ప్రసాద్ ను పెద్దఎత్తున కలుసుకున్న జర్నలిస్టులు
- జర్నలిస్ట్ సందీప్ పై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి
- నందిగామకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆయా మండలాల జర్నలిస్టులు
- నందిగామలో జర్నలిస్టు సంఘాలకు అతీతంగా స్పందన





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 08:** నందిగామ మండలంలో కొందరి ఆకృత్యాలు పెచ్చుమీరాయని, మీడియాపై దాడులు, దౌర్జన్యాలను ఎంత మాత్రం సహించబోమని షాద్ నగర్ తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో ఇటీవలే ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక జర్నలిస్ట్ సందీప్ పై దాడి జరిపిన సంఘటనలో టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు జే.రాఘవేందర్ గౌడ్, నరేష్ ఆధ్వర్యంలో "చలో నందిగామ" కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యక్రమానికి షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఎండి ఖాజాపాషా కెపి, జిల్లా కమిటీ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, నందిగామ కొత్తూరు జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బాధిత జర్నలిస్టు సందీప్ ను పరామర్శించి, దాడి సంఘటనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నందిగామ పోలీస్ స్టేషన్లో సిఐ ప్రసాద్ కు సమస్యను వివరించారు. జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఫిర్యాదులు అందాయని దీనిపై పూర్తి విచారణ చేసి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని సంఘటనకు గల కారణాలను సిఐ ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సందీప్ అతని తల్లిదండ్రులు సీఐ ప్రసాద్ కు అనేక సమస్యలు వివరించారు. కొందరు రాజకీయంగా దాడులు జరుపుతున్నారని కక్ష సాధింపుకు పాల్పడుతున్నారని సీఐ దృష్టికి తెచ్చారు. జర్నలిస్టు సందీప్ ను టార్గెట్ చేసి చంపుతామని బెదిరిస్తున్నారని కొందరు వాట్సప్ లో పరోక్షంగా స్టేటస్లు కూడా పెట్టి బెదిరిస్తున్నారని ఈ సందర్భంగా సిఐకు తెలియజేశారు. వచ్చిన సమస్యలను పరిష్కరించి విచారిస్తామని సిఐ ప్రసాద్ హామీ ఇచ్చారు. సిఐ ప్రసాద్ కు సీనియర్ జర్నలిస్టులు కెపి, అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్, స్థానిక జర్నలిస్టులు దారా యాదయ్య, కర్ణప్ప, బాలు, సంతోష్, చంద్రశేఖర్, వెంకట్, హరి, సురేష్, నరసింహ, రమేష్ తదితరులు పలు సమస్యలను వివరించారు. అదేవిధంగా కొత్తూరు జర్నలిస్టులు హరి జీవన్, నూర్, మధుసూదన్ గౌడ్, ఆంజనేయులు, అనిల్ కుమార్, అర్జున్ తదితరులు సందీప్ కుటుంబానికి మద్దతు తెలియజేశారు. సందీప్ పై మూకుమ్మడిగా పదుల సంఖ్యలో దాడికి పాల్పడడం హేయమైన చర్య అని అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని రాజకీయంగా ఎవరు ఒత్తిడి చేసిన పట్టించుకోకుండా నిష్పక్షపాతంగా జర్నలిస్టు సందీప్ ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. యూనియన్లకు అతీతంగా తరలివచ్చిన సీనియర్ జర్నలిస్టులు నూర్, అనిల్, హరి జీవన్, అర్జున్, సంతోష్, నిరంజన్ తదితరులకు టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

**నిష్పక్షపాతంగా విచారణ జరపాలి**

నందిగామ ఆదాబ్ హైదరాబాద్ తెలుగు దినపత్రిక రిపోర్టర్ సందీప్ పై జరిగిన దాడిని టిడబ్ల్యూజేఎఫ్ అదేవిధంగా యూనియన్లకు అతీతంగా పలువురు ఖండిస్తున్నారని ఈ ఘటనపై పోలీసు శాఖ నిష్పక్షపాతంగా విచారణ జరపాలని స్థానిక మీడియాతో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఎండి ఖాజాపాషా కేపీ అన్నారు. సందీప్ పై కుట్రపూరితంగా ముకుముడిగా దాడి చేయడం సబబు కాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి రౌడీయిజం గుండాయిజం దాడులు సరికావని హితవు పలికారు. ఏదైనా సమస్య ఉంటే ఒకే చోట జీవించేవారు మాట్లాడుకోవాలని భౌతిక దాడులకు పాల్పడడం సబబు కాదని అన్నారు. ఈ ఘటనలో ఎవరి తప్పు ఉన్న పోలీసులు చర్యలు తీసుకోవాలని ఇందులో ఎవరిపై పక్షపాతం అవసరం లేదని నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పోలీసులతో సూచించినట్లు తెలిపారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉండాలని నందిగామలో జరిగిన ఈ సంఘటనలో కొందరు ఉద్దేశపూర్వకంగా రాజకీయ ప్రోత్బలంతో దాడులను ప్రోత్సహించారని విమర్శలు వస్తున్నాయి కాబట్టి దీనిపై ప్రత్యేక విచారణ జరపాలని కోరారు. జర్నలిస్టుల మనోభావాలను వారి స్వేచ్ఛను దెబ్బతీస్తే సహించబోమని హెచ్చరించారు. ఇది వర్గాల మధ్య జరిగిన ఘర్షణ సందర్భంగా వారిని విడిపించడానికి వెళ్లిన సందీప్ పై కక్షపెంచుకొని ఈ దాడులు చేశారని దీనిపై జర్నలిస్టులు నిజనిర్ధారణ చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేదా యాదృచ్ఛికంగా జరిగిందా పోలీసుల విచారణలో తేల్చాలని డిమాండ్ చేశారు. సందీప్ పై మూకుమ్మడి దాడిని మాత్రం టి డబ్ల్యూ పూర్తిస్థాయిగా ఖండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో షాద్ నగర్ ఫెడరేషన్ నాయకులు కె. వెంకన్న బాబు, బైరమోని మహేష్, దిర్శనం శంకర్ జగన్, బాలు, నందిగామ, కొత్తూరు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

## సంక్షేమ పథకాల వెలుగులో ప్రజల జీవితాలు

- ఎమ్మెల్యే రామచంద్రనాయక్





**తొలి అక్షరం/చిన్నగూడూరు సెప్టెంబర్ 8:** ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం" అని ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రు నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. సీఎం రీలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అత్యవసర ఆర్థిక సాయం అందజేశారుకార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నేతలు, గ్రామ అధ్యక్షులు మరియు కార్యకర్తలు హాజర య్యారు. డాక్టర్ రామచంద్రు నాయక్ ప్రజలతో మమేకమై, వారి అనుభవాలు పంచుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రాష్ట్రంలోని పల్లె ప్రాంతాల ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టబడ్డాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా చూస్తున్నాం. పేదల ఆశలు తీరడం, వృద్ధుల గౌరవాన్ని కాపాడడం, యువత భవిష్యత్తు నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటుందనే మా నమ్మకం."కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు, గ్రామస్థులు డాక్టర్ రామచంద్రు నాయక్ కృతజ్ఞతలు తెలుపుతూ, సంక్షేమ పథకాల ద్వారా వారి జీవితాల్లో వెలుగు నింపబడినందుకు అభినందనలు తెలిపారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టాలకై ఉద్యమిస్తాం

- లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి



**తొలి అక్షరం/నరసింహులపేట సెప్టెంబర్ 8:** లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ మరియు తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయవాదుల సమావేశంలో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ.తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిల భారతీయ న్యాయవాద సంయుక్త ఆదివాక్త మంచ్ ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా పేరు పొందిన భారత రాజ్యాంగాన్ని రక్షించడంలో నిరంతరం కృషి చేసే న్యాయవాదులకే రక్షణ లేకపోవడం చాలా బాధాకరం న్యాయవాదులు వృత్తిపరమైన పోరాటాలు చేస్తూనే తమ ప్రొఫెషన్ నీ రక్షించుకోవడంలో కలిసికట్టుగా పనిచేసి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు చేసే వరకు పోరాటాలు నిర్వహించాలని కోరుకుంటున్నామన్నారు మేడ్చల్ కోర్టులో సురేష్ బాబు అనే న్యాయవాది పైన అనుచితంగా దాడి చేసిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు న్యాయవాదులపై దాడులు కొత్తవి కావు భవిష్యత్తులో ఆగేవి కావు కాబట్టి రక్షణ చట్టాలు తక్షణ అవసరముందని మా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ మరియు అఖిల భారతీయ న్యాయవాద సంయుక్త ఆదివాక్త మంచ్ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు

# ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:** ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వము అమలు చేయలేదని ఇప్పటికైనా గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తేదీ: 08.09.2025 సోమవారం రోజున ఆలేర్ పట్టణంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్లో కల్లుగీత కార్మిక సంఘం ఆలేరు మండల 10 వ మహాసభ పూజారి కుమారస్వామి అధ్యక్షతన జరిగింది.ఇట్టి మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొని జయరాములు మాట్లాడుతూ చేతివృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ఇట్టి వృత్తిని గత్యంతరం లేని పరిస్థితులలో ప్రమాదం అని తెలిసిన తమ కుటుంబాల జీవనోపాధి కోసం గీత కార్మికులు కొనసాగిస్తున్నారని ఇట్టి వృత్తిపై అధికారంలోకి వచ్చిన ఏ పార్టీ ప్రభుత్వాలు అయినా సవతి తల్లి ప్రేమ చూపెడుతున్నాయని గీత కార్మికులను వారి కుటుంబాలను ఓట్ల సందర్భంగా మాత్రమే కలవడం హామీలు ఇవ్వడం జరుగుతుందని ఎన్నికలు అయిపోయిన తదుపరి వారి సంక్షేమానికి నిధులు కేటాయించాలన్న ఆలోచన కానీ వారి వృత్తిని ఆధునికరించాలన్న సోయి కానీ ఏ పార్టీ ప్రభుత్వాలకు కూడా ఉండడం లేదని మన హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై సమరశీల ఉద్యమాలను నిర్మించి మన సంఘం ద్వారా అమరుల స్ఫూర్తితో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా గీత కార్మికులందరూ కదలాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనేక రకాల హామీలను గీత కార్మికులకు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగిందని ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు వాటిని అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఇప్పటికైనా గీత కార్మికుల సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించి వృత్తిని ఆధునికరించి వృత్తి చేస్తున్నా అందరికీ కాటమయ్య రక్షణ కవచం అందించాలని ప్రతి గీత కార్మికుడికి వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలు అందించాలని. ప్రతి గీతా కార్మికుడికి ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలని.ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు అందించాలని.వృత్తిలో ప్రమాదానికి గురై మరణించిన సందర్భంలో ఎక్స్ గ్రేషియా 10 లక్షల రూపాయలకు పెంచాలని రాష్ట్రంలో వృత్తులలో గాయపడి మృతి చెందిన పెండింగ్లో ఉన్న 710 మంది గీత కార్మికులకు రావలసిన 12 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు వెంటనే అందించాలని రాష్ట్రంలోని వైన్ షాపులలో 25 శాతం షాపులను గీత కార్మికులకు కేటాయించి అట్టి షాపులను కల్లుగీత కార్మిక సొసైటీలకు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాగీరు కృష్ణయ్య,రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి,రాష్ట్ర నాయకులు దూపటి వెంకటేష్,మొరిగాడి చంద్రశేఖర్, జిల్లా నాయకులు సూదగాని సత్యరాజయ్య, కొరకొప్పుల కిష్టయ్య,మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి,కార్యదర్శి మిట్ట శంకరయ్య,నల్లమాస తులసయ్య,మోరిగాడి రమేష్, బండి రాములు,లోడి చిన్న మల్లయ్య,దొంకేన మహేశ్వర్ మాటూరి కృష్ణమూర్తి,గడ్డమీ సత్తయ్య,దంతూరు వెంకటేష్, దూడల శ్రీనివాస్,కొంచెం కృష్ణమూర్తి,దూసరి ఆంజనేయులు,దూసరి మురళీధర్,పల్లె రాజాలు, గణగాని మల్లేశం,బండి నరేందర్, దూపటి లింగమయ్య,సూదగాని సురేష్,తండా మధు,తండా యాదగిరి,బండి పాండరి, నామాల కృష్ణమూర్తి ,దూసరీ గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి సిపిహెచ్చీఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

### పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటాం

### ఎమర్పియస్,వి ఎచ్ పి యస్,ఎంఎస్పీ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం రోజు వికలాంగుల పోరాట సమితి చేయూత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ - ఎంస్పీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ విఎచ్పీయస్ ఎంఎస్పీ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా సోమవారం రోజు కలెక్టరేట్ ముట్టడి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే వేలాది మందితో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా కో ఇంచార్జీలు పల్లెర్ల సుధాకర్ మాదిగ,దుప్పల్లి అనిల్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ,విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ్మా,విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు బర్రె శంకర్,ఎర్ర వీరన్న, లాలన్న, ధనుంజయ్య గౌడ్, ఎండీ హుస్మాన్,సిద్దా రెడ్డి,ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ,దుబ్బ దానయ్య మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ,జెర్రిపోతుల కరుణాకర్ మాదిగ,చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ,కోట ఉపేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు. విఎచ్పియస్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శ

**జేపీసీ చైర్మన్ డోలి సత్యనారాయణ,చిలువేరు సమ్మి గౌడ్.**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8:** మహబూబాబాద్ పట్టణానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి, మహబూబాబాద్ మాజీ సర్పంచ్ సాదుల శ్రీనివాస్ మాతృమూర్తి సాదుల రామ నర్సమ్మ ఇటీవల అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రామ నర్సమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి శ్రీనివాస్ కి మనోధైర్యాన్ని కల్పించారు మహబూబాబాద్ జేపీసీ చైర్మన్ డోలి సత్యనారాయణ, కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఏబీఎన్ నవాబ్,అశోక్, గుణగంటి మోహన్, చాగంటి శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం 3 గ్రామ కమిటీలు ఏకగ్రీవం







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బొల్లెపల్లి,తాజ్ పూర్ మరియు మోత్కూరు మండలంలోని పనకబండ గ్రామాల కుమ్మర సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశంల నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు భువనగిరి మండల కో కన్వీనర్ కొయ్యడ లక్ష్మయ్య ఆధ్వర్యంలో తాజ్ పూర్ కుమ్మర సంఘం గ్రామ కమిటీని తాజ్ పూర్ గ్రామ కులస్తుల మరియు కుమ్మర మాజీ సర్పంచ్లు బొమ్మరపు సురేష్ మరియు బొమ్మారపు బాలరాజుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు : బొమ్మరపు బాలరాజ్, ప్రధాన కార్యదర్శి: బొమ్మారపు కొండల్, కోశాధికారి: బొమ్మరపు ప్రవీణ్, యువజన విభాగం: బొమ్మరపు గణేష్,భాను ప్రసాద్ రాజకీయ విభాగం నుండి బొమ్మరపు సురేష్ మరియు బొమ్మరపు బాలరాజు,కార్యవర్గ సభ్యులు : బొమ్మరపు గురుమూర్తి ,బొమ్మారపు బాలరాజ్, బొమ్మారపు శ్రీశైలం, బొమ్మరపు ఉమేష్, బొమ్మరపు సురేష్, బొమ్మారపు బాబు, బొమ్మలకు వెంకటేష్, బొమ్మారపు నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాజ్ పూర్ గ్రామ కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముఖ్య అతిధులు ఓరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులను చైతన్య పరచడమే మా లక్ష్యం అని, కుమ్మర కులంలో పుట్టిన ప్రతి ఒక్కరు కులానికి సమయం ఇవ్వాలని అన్నారు.తదనంతరం బోల్లేపల్లి కుమ్మరి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు నానంచర్ల బిక్షపతి రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్, గౌరవ అధ్యక్షులు గుమ్మిడేల్లి స్వామి,ఉపాధ్యక్షులు గుమ్మిడేల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి నానం చర్ల బాలయ్య, కోశాధికారి నానం చర్ల బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు రామచందర్, శ్రీనివాస్, రమేష్, లింగస్వామి, నరసింహ, బాలరాజు,కిష్టయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తదనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మోత్కూరు మండల కన్వీనర్ మారుపాకల బిక్షపతి కో కన్వీనర్ నరుకుడు బిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొండగడప కుమ్మర సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు చేతరాశి నవీన్,ప్రధాన కార్యదర్శి చేతరాశి మల్లేష్,కోశాధికారి చేతరాశి మల్లయ్య, కార్యవర్గ సభ్యులు చేతరాశి చిన్న సత్తయ్య, చేతరాశి పెద్ద సత్తయ్య, చేతరాశి బిక్షమయ్య, చేతరాశి యాదయ్య, చేతరాశి నరసయ్య, చేతరాశి సోమయ్య,చేతరాశి కృష్ణ, చేతరాశి హరికృష్ణ, చేతరాశి శ్రీనాథ్, చేతరాశి వెంకటమ్మ, చేతరాశి నిర్మల ,చేతరాశి పూలమ్మ, చేతరాశి ఉపేంద్ర లను కొండగడప గ్రామ కుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు మారుపాకల వెంకటేష్ పాల్గొన్నారు.

# పెన్షన్ పెంచాలి కొత్త పెన్షన్లు రావాలి

**ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ..**

**షాద్ నగర్‌లో పెన్షన్ల హామీపై ఎమ్మార్పీఎస్ భారీ సమావేశం..**

**పెన్షన్ పెంచేంతవరకు పోరాటం తప్పదన్న మాదిగ నేత..**

**సీఎం రేవంత్ పై తీవ్ర విమర్శలు..**

**వికలాంగుల పొట్ట కొడుతున్నాడని ఆరోపణ..**

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రహదారులను దిగ్బంధం చేస్తాం**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 08:** ఎన్నికల ముందు పెన్షన్లు పెంచుతారని హామీ ఇచ్చి గద్దెనెక్కాడు.. తీరా అధికారం చేతుల్లోకి వచ్చాక నిరుపేదలను, వికలాంగులను మోసం చేశాడు.. ప్రతిపక్షాలకు వీటిపై పోరాడే తీరికలేదు.. కానీ నేను పేద వర్గాల బిడ్డని.. పోరాటం చేస్తాను.. ప్రభుత్వం దిగివచ్చేదాకా పట్టు వదిలేది లేదు.. రహదారులను కనివిని ఎరుగని రీతిలో దిగ్బంధం చేస్తాం.. అంటూ ఎమ్మార్పీఎస్ అధి నేత మందకృష్ణ మాదిగ కాంగ్రెస్ సర్కార్ పై విరుచుకు పట్టారు. షాద్ నగర్ పట్టణంలోని గౌరీ గార్డెన్ లో పెన్షన్ లో ఆమె నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో మహిళా అధ్యక్షురాలు సిలివేరి యాదమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తాను ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోతే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాళ్లు లేనోళ్లు, చేతులు లేని వాళ్ళు, కళ్ళు లేనోళ్లు పెన్షన్ల కోసం ఎదురు చూస్తుంటే ప్రభుత్వం వేడుక చూస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వారిని దగా చేసిందని న్యాయం చేసే వరకు నా పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. **ఎందుకింత ద్రోహం..?** వికలాంగుల పెన్షన్ 4వేల నుంచి 6 వేలకు, వృద్ధులు వితంతువుల చేయూత పెన్షన్ 4వేల వరకు, కండరాల రోగులకు, ఇతర తీవ్రమైన రోగాలు ఉన్నవారికి ఆంధ్రప్రదేశ్ తరహాలో 15000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచుతామని గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్న పెంచకుండా నమ్మకద్రోహం చేశారని అన్నారు. పెన్షన్ దారుల శక్తి ఏమిటో నిరూపించేందుకు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కావాలని, ప్రభుత్వం మెడలు వంచి పెన్షన్ సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి బంగ్లాలో పుట్టాడు, కెసిఆర్ గడిలో పుట్టాడు.. వాళు వేల ఎకరాలు ఉన్న భూస్వాముల కుటుంబాల్లో పుట్టారు కాబట్టి వాళ్లకు పేదల బాధలు పట్టవు. నేను పురుగు గుడిసెలో పుట్టాను పేదల కష్టాలు నాకు తెలుసు. అందుకే పేదల హక్కులు సాధించేందుకు రాష్ట్ర మొత్తం తిరుగుతున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఒకవైపు పక్క రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్ ఇస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్లు ఇవ్వకుండా 21 నెలలుగా 21 వేల కోట్ల రూపాయలను మిగిల్చుకున్నారని ఆరోపించారు. పెన్షన్ల మీద ఆధారపడి జీవించే ప్రజలను గాలికి వదిలేసి పాలన చేసే ముఖ్యమంత్రికి పేదలగోస పట్టడం లేదని అన్నారు. **ప్రతిపక్షాలు ఏం చేస్తున్నాయి..?** పేదలకు పెన్షన్ ఇవ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పించుకు తిరుగుతుంటే ప్రతిపక్షాలు వేడుకచూస్తున్నాయని మందకృష్ణ విమర్శించారు. అన్యాయాన్ని ప్రశ్నించకుండా ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని ఆయన విరుచుకుపడ్డారు. అనేక అంశాల మీద ప్రభుత్వాన్ని ప్రశ్నించే పార్టీలకు కాళ్లు లేనోళ్ల, ముసలోళ్ళ సమస్యల మీద ఒక్క నిమిషం మాట్లాడే తీరిక లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష వివక్ష పార్టీలు మౌనం వీడాలని అన్నారు. ఈరోజు పేదలకు 2వేలు, వికలాంగులకు 4వేలు పెన్షన్ల రూపంలో వస్తున్నాయంటే 13 ఏళ్ల కింద పాలకుల మెడలు వంచేలా లక్షలాది మందితో సభ పెట్టి తాను చేసిన పోరాటమే కారణమని అన్నారు. భూస్వాములకు రైతు భరోసా పేరుట వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నప్పుడు వృద్ధులు, వికలాంగులకు ఎందుకు డబ్బులు ఇవ్వరని ధ్వజమెత్తారు. పెన్షన్ బాధితులు అందరూ రోడ్డెక్కి ఆందోళన చేపట్టాలని అన్నారు. ఈరోజు అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించామని 12న తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండలాల ముందు మహాధర్నా, 20న హైదరాబాద్, విజయవాడ రహదారి దిగ్బంధం 21 నుంచి 26 వరకు గ్రామ పంచాయతీల ముందు నిరసన దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 27న తెలంగాణ వ్యాప్తంగా అన్ని రహదారులను దిబ్బంధం చేస్తామని హెచ్చరించారు. అక్టోబర్ లోపు పెన్షన్ పెంచకపోతే లక్షలాది మందితో పరేడ్ గ్రౌండ్లో పెన్షన్ దారుల మహాగర్జన, మహాసభలు చేపట్టి ప్రభుత్వాన్ని కుప్పకూలుస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా నాయకుడు కర్రే మైసయ్య, తిమ్మగళ్ళ జంగయ్య, ఎం.డి అనిఫ్ మియా, శంకర్రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తుడుం కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఫరుక్ నగర్ మండలాధ్యక్షుడు జోగు నాగభూషణం మాదిగ, అనేగళ్ల ఆనంద్ మాదిగ, చిర్ర శీను మాదిగ, బాలరాజు మాదిగ, సిహెచ్ అశోక్ మాదిగ, శ్రీశైలం మాదిగ, శ్రవణ్ మాదిగ నియోజకవర్గ పెన్షన్ దారులు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం

**ఔషధ రహిత ఆరోగ్య చికిత్స విధానమే ఫిజియోథెరపి.డా రవీందర్ చౌకిదార్.**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8:** ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం సందర్భంగా మానుకోట పట్టణంలోని శ్రీ రామకృష్ణ హాస్పిటల్‌లో ఫిజియోథెరపి డే వేడుకలు మానుకోట ఫిజియోథెరపిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానుకోట ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ నాయక్ కేక్ కట్ చేసి ఫిజియోథెరపిస్టులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి మందులు లేకుండా అన్ని రకాల ఫిజియోథెరపి విధానాలను ఉపయోగించి రోగి యొక్క ఆరోగ్య పరిస్థితిని ఫిజియోథెరపి మెరుగుపరుస్తుంది. ప్రాథమిక చికిత్స నుండి అతి క్లిష్టమైన వ్యాధుల వరకు కూడా ఫిజియోథెరపి ద్వారా రోగులు ఆరోగ్యాన్ని తిరిగి పొందుతున్నారు. శస్త్రచికిత్సల తర్వాత, క్రీడల్లో గాయాల తర్వాత, వృద్ధాప్యంలో రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఫిజియోథెరపి అపూర్వమైన సేవ అందిస్తుంది. ఫిజియోథెరపి లో ఎలక్ట్రోథెరపీ, మాన్యువల్ థెరపీ, ట్రిగ్గర్ పాయింట్ రిలీజ్, డ్రై నీడ్లింగ్,కప్పింగ్ థెరపీ, టేపింగ్, వ్యాయామ థెరపీ వంటి ఆధునిక చికిత్సా విధానాలు వినియోగంలో ఉన్నాయి. ఇవి శరీరానికి సహజమైన కదలికల ఆధారంగా జరుగుతాయి.తెలంగాణ ఫిజియోథెరపిస్టు యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఫిజియోథెరపి అనేది రోగిని అంగవైకల్యం కాకుండా కాపాడే ఒక గొప్ప వైద్య విధానం.రోగులు తిరిగి సాధారణ జీవనానికి చేరుకోవడంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర అపారమైంది. ఫిజియోథెరపి చేయించడం వల్ల ఎటువంటి నెగటివ్ రిజల్ట్స్ ఉండవు, ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టులకు తగిన న్యాయం జరగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక ఫిజియోథెరపి విభాగం ఏర్పాటు చేస్తే,కార్పొరేట్ స్థాయి చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంత్ చారి కూడా ఒక ఫిజియోథెరపిస్టే. కాబట్టి ఆయన పేరు మీద రాష్ట్రంలో ఫిజియోథెరపీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేస్తే అది ఉద్యమ త్యాగానికి గౌరవం కలిగించడమే కాకుండా, భవిష్యత్ తరాల ఫిజియోథెరపి విద్యార్థులకు స్ఫూర్తినిస్తుంది.ఆ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా అనేకమంది ఫిజియోథెరపిస్టులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి.శ్రీ రామకృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ తోట సంపత్ ఫిజియోథెరపిస్టులందరికీ ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టులు డాక్టర్ విజయ్,డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గణేష్, డాక్టర్ రాజా, డాక్టర్ సౌమిత్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఊరట కల్పించే చట్టాలు అవసరం

- **న్యాయ వ్యవస్థలో సంస్కరణలు**
- **పాత చట్టాలు కొత్త ఇబ్బందులు**
- **పెన్షనర్లు, వాహనదారుల కష్టాలు**
- **ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), సెప్టెంబర్8:** కొత్త చట్టాలను రూపొందించడంలో ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవనాన్ని సులభతరం చేయడం, న్యాయం అందించడం. కానీ కొన్ని దశాబ్దాల క్రితం రూపొందించిన పాత చట్టాలు నేటికీ అమల్లో ఉండటంతో అవి ప్రజలకు అనవసరమైన ఇబ్బందులను సృష్టిస్తున్నాయి. ఆధార్, బయోమెట్రిక్స్, డిజిటల్ గవర్నెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలు అందుబాటులోకి వచ్చినా, పాత చట్టాలు మాత్రం వాటికి అనుగుణంగా మారలేదు. దీనివల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు అని ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తొలి అక్షరం తో తన అభిప్రాయాలను తెలియజేశారు. **పెన్షనర్ల సమస్యలు: బయోమెట్రిక్ ఉన్నా లైఫ్ సర్టిఫికేట్ కష్టాలు:** ప్రతి సంవత్సరం పెన్షనర్లు తమ “లైఫ్ సర్టిఫికేట్”ను సమర్పించడం తప్పనిసరి. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్స్ ఉన్నప్పటికీ, వృద్ధులు మరియు రోగులు క్యూలలో గంటల తరబడి నిలబడి ఇబ్బందులు పడుతున్నారు. ఇది అమానవీయం అని నిపుణులు విమర్శిస్తున్నారు. లైఫ్ సర్టిఫికేట్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ చేసి, ఆధార్-లింక్డ్ బయోమెట్రిక్ ద్వారా పెన్షనర్ల స్థితిని ఆటోమేటిక్‌గా ధృవీకరించాలని సూచనలు వెల్లువెత్తుతున్నాయి. **దొంగిలించిన వాహనాల కష్టాలు: ‘షూరిటీ’ నిబంధనల భారాలు:** దొంగిలించబడిన వాహనం దొరికినా, యజమాని దానిని వెంటనే తిరిగి పొందలేకపోతున్నారు. ఆధార్, రిజిస్ట్రేషన్, లైసెన్స్ ఉన్నప్పటికీ, కోర్టు “షూరిటీ”ని తప్పనిసరిగా కోరుతుంది. షూరిటీ ఇచ్చే వ్యక్తికి ప్రభుత్వ బకాయిలు లేకపోవడం వంటి కఠినమైన షరతులు సాధారణ ప్రజలకు భారంగా మారాయి. ఈ ప్రక్రియ పూర్తయ్యేలోగా వాహనాలు పోలీస్ స్టేషన్లలో పాడైపోతున్నాయి, యజమానికి రెండోసారి నష్టం జరుగుతుంది. **చట్టాల్లో మార్పులు, సాంకేతికత వినియోగం:** ఈ సమస్యల పరిష్కారానికి కొన్ని సూచనలు ముందుకు వచ్చాయి. దొంగిలించిన వాహనాల విషయంలో, ఆధార్ మరియు ఇతర పత్రాలను పరిశీలించి, వెంటనే వాహనాన్ని విడుదల చేసే అధికారాన్ని పోలీస్ కమిషనర్ లేదా సీనియర్ అధికారులకు ఇవ్వాలని సూచించారు. షూరిటీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయకుండా, దానిని సులభతరం చేయాలని, ప్రభుత్వ బకాయిల సర్టిఫికేట్ వంటి కఠినమైన షరతులను తొలగించాలని పేర్కొన్నారు. **కాలం చెల్లిన చట్టాలపై పునర్విమర్శ:** ప్రజల జీవనంపై నేరుగా ప్రభావం చూపే చట్టాలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా పునర్విమర్శ చేసి సవరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చట్టాలు సాంకేతిక, సామాజిక పరిణామాలకు అనుగుణంగా ఉండాలని, పాత నిబంధనలను తొలగించి, ఆధునిక సమాజానికి అనుకూలంగా రూపొందించాలని కోరుతున్నారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన చట్టాలు భారంగా మారకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు చెబుతున్నారు.



ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు

# రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న కాప్రా జీహెచ్ఎంసీ అధికారులు

- జీహెచ్ఎంసీ కమిషనర్‌కు కాంగ్రెస్ నాయకుడు పత్తి కుమార్ ఫిర్యాదు
- నాణ్యతలేని ప్యాచ్‌వర్క్‌లు, అధ్వాన్నంగా మారిన రోడ్లు
- గణేశ్ నిమజ్జన వేడుకల సమయంలో ప్రజల తీవ్ర ఇబ్బందులు
- ఎల్లారెడ్డి గూడ, జమ్మిగడ్డ మార్కెట్ రోడ్డులో గుంతలమయంగా రోడ్లు
- ప్రభుత్వానికి మంచి పేరు తేవాల్సిన అధికారులు చెడ్డపేరు తెస్తున్నారు
- ఎన్ఆర్ఐ కాలనీలో అవినీతిపై విజిలెన్స్ విచారణకు డిమాండ్
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకుడు పత్తి కుమార్







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్8:** కాప్రా డివిజన్‌లోని రోడ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకుడు పత్తి కుమార్ జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.అధికారులు సరిగా పని చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇది తెలంగాణ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తుందని ఆయన ఆరోపించారు. **నాణ్యత లేని ప్యాచ్ వర్క్‌లు:** కాప్రా డివిజన్‌లో చాలా రోడ్లు గుంతలమయంగా మారాయని, దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పత్తి కుమార్ అన్నారు. అధికారులు అక్కడక్కడ నామమాత్రంగా ప్యాచ్ వర్క్‌లు చేపడుతున్నారని, అవి నాణ్యత లేకుండా ఉన్నాయని ఆయన ఆరోపించారు. వినాయక నిమజ్జన వేడుకలు దగ్గర పడుతున్న తరుణంలో, వినాయకులను తీసుకెళ్లే దారులైన కాప్రా, ఎల్లారెడ్డి గూడ, జమ్మిగడ్డ మార్కెట్ రోడ్డు పరిధిలోని రోడ్లు బాగా దెబ్బతిన్నప్పటికీ మరమ్మతులు చేపట్టలేదని ఆయన అన్నారు. **ప్రజలు పడే బాధలు:** ప్రజలకు మంచి పనులు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాల్సిన అధికారులు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలు ప్రభుత్వాన్ని తిట్టే విధంగా చేస్తున్నారని పత్తి కుమార్ విమర్శించారు. నాణ్యత లేని పనులకు పాల్పడుతున్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. **అవినీతిపై విజిలెన్స్ విచారణకు డిమాండ్:** అదేవిధంగా కాప్రా డివిజన్‌లోని ఎన్ఆర్ఐ కాలనీ వంటి కొన్ని కాలనీలలో సెక్యూరిటీ గేట్లు పెట్టుకున్నారని, ఆ కాలనీలలో రోడ్లు, పార్కులు నిర్మించడంలో అవినీతి జరిగిందని పత్తి కుమార్ ఆరోపించారు. ఈ అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సమర్పించిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు కొట్టి వేసిన కోర్టు

## బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధించేవరకు పోరాటం ఆగదు.సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8:** నాడు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని జరిగిన ఉద్యమాలలో భాగంగా సోమవారం జిల్లా కోర్టుకు సిపిఐ, కాంగ్రెస్ నేతలు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం కోర్టు కేసులు కొట్టివేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి మాట్లాడుతూ నాడు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కోసం పోరాడితే అక్రమంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కేసులు పెట్టింది అన్నారు. 2014 ఉమ్మడి విభజన చట్టంలో ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించి ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఆదుకోవాలని ఉద్యమాలు నిర్వహించిన గత 11 ఏళ్లుగా బిజెపి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించకుండా కాలయాపన చేస్తుందన్నారు వెంటనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలన్నారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఉంటూ కనీసం ఒక్కసారి కూడా బయ్యారం ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడలేదు అన్నారు, ఎన్ని కేసులు పెట్టినా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించే తవరకు పోరాటం ఆగదని తెలిపారు. కేసుల చుట్టూ ఏళ్ల కొద్దీ తిరిగామని అన్నారు.హాజరైన వారిలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రామరాజు శంతన్, సిపిఐ నాయకుడు మిరియాల మల్లికార్జున్ ఉన్నారు.

# తాజా మాజీ జడ్పీటీసీ సమక్షంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెసులోకి చేరిక

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో సోమవారం రోజున తాజామాజీ జడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్త సమక్షంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు జినకల నరసయ్య కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజామాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామ నల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంటపల్లి సూరయ్య,తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మైనార్టీ రెసిడెన్సి స్కూల్ అకస్మిక తనిఖీ





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8:** సోమవారం డోర్నకల్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మైనారిటి రెసిడెన్షియల్ పాటశాల ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పేషెంట్ ల యొక్క వివరాలను, సిబ్బంది వివరాలను, ల్యాబ్ ను,చుట్టూ పరిసరాలను తనిఖీ చేశారు.ఆసుపత్రి చుట్టుప్రక్కల పరిశుభ్రమమైన వాతావరణంతో వచ్చే రోగులకు వైద్యాన్ని అందరికి ఖచ్చితంగా అందేలా చూడాలన్నారు. సరిపడా మందులు ఆసుపత్రిలో ఎప్పటికి అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. లేకపోతే తెప్పించుకోవాలన్నారు. అనంతరం మైనారిటీ రెసిడెన్షియల్ పాటశాలను తనిఖీ చేసి. అక్కడి వంటశాల, స్టోర్ రూం, హాస్టల్ గదులు, తరగతి గదులను, స్టాఫ్ రూం లను పరిశీలించారు. విద్యార్థుల యొక్క తరగతి గదిలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి షెడ్యుల్ ప్రకారం సిలబస్ పూర్తి చేసి విద్యార్థులలోని సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలన్నారు. పాటశాల ఆవరణలో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలన్నారు.ఇట్టి తనిఖీ లో డోర్నకల్ మునిసిపల్ కమిషనర్ నిరంజన్, వైద్యాదికారులు, తదితరులు ఉన్నారు.

# కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8:** సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు. మండలాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ద్వారా యూరియా పంపిణీని స్వయంగా పరిస్థితిని పరిశీలిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ జరగాలని అన్నారు. క్యూ లైన్ లలో తోపులాట జరగకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం కె.జి.బి.విని తనిఖీ చేసి స్టోర్ గదిని పరిశీలించి నాణ్యమైన వంట పదార్థాలతో విద్యార్థులకు వంట వండి పెట్టాలని అన్నారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.కేసముద్రం, ఇనుగుర్తి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉంటూ ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రులోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.కేసముద్రం అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యంపై టీచర్లు ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ వహించలన్నారు.ఇట్టి తనిఖీ లో మండలాల ప్రత్యేక అధికారులు, వైద్యాదికారులు, ఉన్నారు.

# ఖేలో ఇండియా సౌత్ జోన్ జాతీయ స్థాయి ఉర్షు పోటీలకు అనంతారం ఆదర్శ పాఠశాల విద్యార్థినులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 8:** ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఉర్షు పోటీలలో అనంతారం ఆదర్శ పాఠశాల విద్యార్థినులు 40 మంది మహబూబాబాద్ జిల్లా నుంచి పాల్గొనగా అందులో 20 మంది విద్యార్థినులు వివిధ వెయిట్ విభాగాలలో అత్యంత ప్రతిభ కనబర్చి 20 పతకాలు సాధించి మహబూబాబాద్ జిల్లా ఓవర్ ఆల్ చాంపియన్ షిప్ సాధించడం లో విశేష కృషి చేసి జాతీయ స్థాయి ఉర్షు పోటీలకు ఎంపికయ్యారు. (బంగారు పతకాలు) 1.బి.కీర్తన 2. టీ. గీత 3. జి. జాహ్నవి 4. బి . నిహారిక 5. కె . భార్గవి 6. బి ఇందు ( రజిత పథకాలు ) 7. ఎండీ. రూబీన 8. ఆ. దీపా 9. ఈ. పావని 10. వి. సిరి 11. డి. శివ తరుణి 12. ఎం. సంకీర్తన (కాంస్య పథకాలు)13. వి. భార్గవి 14. ఏ. ప్రేరణ 15. జి. జీవిత 16. బి.ప్రణ శ్రీ 17. పి. లాస్య ప్రియా 18. వి. రిశివిత 19. ఎం.శ్రీ హర్షిత 20. వి. శాన్వీ శ్రీఈ 20 మంది విద్యార్థినులు తెలంగాణలో వరంగల్ లో జరిగే ఖెలో ఇండియా సౌత్ జోన్ జాతీయ స్థాయి ఉర్షు పోటీలకుఎంపికయ్యారు. అని ప్రిన్సిపాల్ జి ఉపేందర్ రావు తెలిపారు జాతీయ స్థాయి ఉర్షు పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి ఉపేందర్ రావు, పిడి కెఎస్ వర్మ, సిస్టర్స్ అకాడమి కోచ్ సనవుల్ల బిన్ మహబూబ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# వీరనారి ఐలమ్మ మహిళా లోకానికి స్ఫూర్తి..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## చాకలి ఐలమ్మ విగ్రహా విష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శంకర్

## కల్వకుర్తి నియోజకవర్గంలోని రావిచేడులో కార్యక్రమం..

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిజెపి నేత ఆచారి

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 08:** దేశంలో కొందరు మహనీయులు స్వతంత్ర పోరాటం కోసం రంగంలోకి దిగితే, కొందరు సామాజిక న్యాయం కోసం పోరాటం చేశారని, అలాంటి వారిలో వీరనారి ఐలమ్మ కూడా ఒకరిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని రావిచేడు గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక అసమానతలు లేని ప్రపంచాన్ని సృష్టించేందుకు మహాత్మా గాంధీ కన్నకలలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజం చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మహానుభావులను నిత్యం తలుచుకొని వారిని పూజించాలని అన్నారు. చాకలి ఐలమ్మ త్యాగాలు మరువలేనివని, బడుగు వర్గాల ఉన్నతికి ఆమె ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. సేవా తత్పరతకు, త్యాగ నిరతికి కులాలు, మతాలతో సంబంధం ఉండదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఆనాటి చాకలి ఐలమ్మ కాలం నుంచి నేటిదాకా దేశం కోసం నడుము కట్టిన మహిళా మండలి ఎందరో ఉన్నారని అన్నారు. చట్టసభలలో 33 శాతంమహిళా రిజర్వేషన్ అమలు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన డిమాండ్ చేశారు. వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా కష్టపడి పని చేస్తున్నారని, ఏ అవసరం ఉన్న నేరుగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాట్లాడి అభివృద్ధి వైపు అడుగులు వేస్తారని అన్నారు. బిజెపి నేత ఆచారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల విషయంలోనైనా, ఇతర ఏ సంక్షేమ పథకాలలోనైనా బీసీలకు జనాభా దామాషా ప్రకారం న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక ఎమ్మెల్యే ఎందుకోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పోరాటంలోనూ బీసీల పాత్ర ఉందని, కానీ ప్రతి చోటా బీసీలు వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల భవిష్యత్తు కోసం నిరంతర పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

